17 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
బుధవారం | 03 ఏప్రిల్ 2024 | పేజీలు 13



రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడాలి

వైసీపీ నుంచి టీడీపీలోకి క్యూ కట్టిన నాయకులు

రాప్తాడు నియోజకవర్గంలో జోరందుకున్న వలసలు

తాజాగా పూలకుంట నుంచి కీలక నాయకులు చేరికలు

ఇంకా వలసలు చూస్తారన్న మాజీ మంత్రి పరిటాల సునీత

## రానున్న కాలంలో
# వైసీపీ ఖాళీ అవుతుంది

వైసిపి ఆరాచకాలను పారదోలుదాం

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :**

ఎన్నికల వేళ రాప్తాడు నియోజకవర్గంలో వైసీపీకి దెబ్బ మీద దెబ్బ పడుతోంది. ప్రతి రోజు ఆ పార్టీ నుంచి నాయకులు టీడీపీలోకి క్యూ కడుతున్నారు. తాజాగా అనంతపురం రూరల్ మండలం పూలకుంట గ్రామానికి చెందిన కొందరు కీలక వైసీపీ నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. మాజీ మంత్రి పరిటాల సునీత తన క్యాంపు కార్యాలయంలో వారికి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైసీపీని అధికారంలోకి

మిగతా 3లో

# వడదెబ్బ ప్రాణాంతకం.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

జిల్లాలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున వడదెబ్బ తగలచ్చని ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు పేర్కొన్నారు.

## జిల్లా కలెక్టర్ పి అరుణ బాబు

**పుట్టపర్తి మేజర్ న్యూస్:**



మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా విపత్తులు నిర్వహణ శాఖ ఆధ్వర్యంలో వివిధశాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి ప్రజలు వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయాశాఖల ద్వారా చేపట్టవలసిన చర్యలపై జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు. ప్రజలు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఎక్కువగా ఎండలలో బయట తిరగవద్దని, ఉదయం, సాయంత్రం మాత్రమే అత్యవసరమైన పనులు చేసుకోవాలని సూచించారు. వృద్ధులు,చిన్న పిల్లలు ఇంటికే పరిమితం కావాలన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయాలలో, పట్టణ కార్యాలయాలలో ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ఉండాలిని, తప్పనిసరిగా తగినన్ని ఓఆర్ఎస్ ప్యాకెట్లు అన్ని ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలలో అందుబాటులో ఉండే లా చూడాలన్నారు. పట్టణాలలో, గ్రామాలలో నిఘా పెంచి ఆసుపత్రిల లో,ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలలో నమోదైన పేషెంట్స్ స్థితిగతులు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ప్రజలకు వడదెబ్బ ఉపశమన సహకారం అందించాలని వైద్య అధికారులను ఆదేశించారు. పట్టణాలలో,గ్రామ సచివాలయాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు.ఎండ తీవ్రతకు వడదెబ్బ తగిలితే ప్రాణాపాయం జరగవచ్చని అందుకే ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అరుణ్ బాబు సూచించారు. తప్పనిసరిగా పరిస్థితిలో బైటకు వెళ్ళవలసి వస్తే కాటన్ దుస్తులు ధరించాలని అలాగే గొడుగులు వాడాలని, తలకు టోపీలు ధరించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో నల్ల దుస్తులు వాడకూడన్నారు. పిల్లలు, వృద్దులు కుటుంబ సభ్యుల సహకారంతోనే బైటకు వెళ్లాలని వారితో తప్పనిసరిగా త్రాగునీరు తీసుకెళ్లాలని సూచించారు. చలవ కళ్లద్దాలు వాడితే మంచిదని మంచిదని, ఎట్టిపరిస్థితిలో శరీరాన్ని నిర్జలీకరణం (డిహైడరేషన్) చేసే కారకాలైన మద్యం, తేనీరు, కాఫీ, కార్బోనేటెడ్ పానీయలు సేవించకూడదని సూచించారు. సాధ్యమైనంత ఎక్కువగా ప్రతి ఒక్కరు మజ్జిగ, బార్లీ, త్రాగునీరు తీసుకువాలని, వీలైనంత వరకు ఇంటి ఆవరణలో చలువ పందిళ్ళువేసి ఎండ తీవ్రతనుంచి రక్షించుకోవాలని సూచించారు. ప్రోటీన్లు ఎక్కువ ఉన్న ఆహారం, నిలవ ఆహారం తీసుకోవద్దని అన్నారు. వడదెబ్బ ప్రాణంతకమైనందున వడదెబ్బ తగిలినట్టు ఎవరికైనా అనుమానం

మిగతా 3లో



## ఇమామ్లుకు - మౌజానులకు
# రంజాన్‌తోఫా పంపిణీ

» తోఫా పంపిణీ చేసిన- హీరాపురం ఫయాజ్ బాష

» ఆ అల్లా దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలి

» సుఖ సంతోషాలతో రంజాన్ పండుగను జరుపుకోవాలి : హీరాపురం ఫయాజ్ బాష

**తాడిపత్రి మేజర్ న్యూస్ :** పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకుని ప్రతి సంవత్సరం లా గానే ఈ సంవత్సరం కూడా ఇమామ్లుకు మౌజానులకు ఫయాజ్ భాష ట్రస్ట్ ద్వారా ట్రస్ట్ చైర్మన్ హీరాపురం ఫయాజ్ భాష మంగళవారం తన నివాసంలో రంజాన్ తోఫా పంపిణీ చేశారు.కార్యక్రమానికి విచ్చేసిన ఇమామ్లును మౌజానుల ను శాలువ తో సన్మానిస్తూ స్వీట్‌బాక్స్ అందించి ఇమామ్లుకు 6500,మౌజానులకు 3500 రూపాయలుగా 30 మసీదులలో ఉన్న 60 మందికి మొత్తం 3 లక్షల పదివేల రూపాయలు నగదును రంజాన్ తోఫా గా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఇమామ్‌లు మాట్లాడుతూ

మిగతా 4లో



కన్నీటి పర్యంతమైన హౌస్ సర్జన్లు

# వేధింపుల పర్వం ఆపండి

చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు

నర్సులు వేధిస్తున్నారంటూ హౌస్ సర్జన్ల ఆవేదన

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :**

హౌస్ సర్జన్లు కన్నీటి పర్యంతంతో తమ గోడును వెళ్ళగక్కారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో 2019 హౌస్ సర్జన్ల బ్యాచ్ తీవ్ర ఆవేదనతో తమ కన్నీటి పర్యంతంతో మంగళవారం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు ను కలిసి తమ వినతిని అందజేశారు. ఆసుపత్రి పరిధిలో విధులు నిర్వహిస్తున్న తమను పోస్ట్ గ్రాడ్యుయేట్ (పీ జీ) లు, నర్సులు తీవ్ర వేధింపులకు గురి చేస్తున్నారని తమను ఇష్టం వచ్చినట్లు మాట్లాడి తమ విధులకు తీవ్ర ఆటంకం కలిగిస్తున్నారని వారు విన్నవించారు. ఆసుపత్రి పరిధిలో ఇటీవల హౌస్ సర్జన్లు గా బాధ్యతలు స్వీకరించిన తమకు విధులు నిర్వహించాలంటేనే నరకాన్ని అనుభవించినంత తీరుగా మారిందని దీంతో తీవ్ర ఆవేదనలో ఉన్నట్లు వారు తెలియజేశారు. వైద్య వృత్తి అంటేనే

మిగతా 03 »

# ఎన్నికల ఉల్లంఘనలపై అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం

## జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :**

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి లో భాగంగా సంబంధిత అనుమతులు, కంట్రోల్ రూమ్, ఇతరత్రా చర్యల కు ఉపక్రమించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ తెలిపారు. మంగళవారం స్థానిక



తహశీల్దార్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ విలేకరులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఎంసిసి ఉల్లంఘనలపై చర్యలు

మిగతా 02 »

# ఎన్డీఏ కూటమి అభ్యర్థిని గెలిపిద్దాం

## ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి

కేంద్ర నిధులతో రాష్ట్ర ప్రభుత్వం ప్రగల్భాలు

04



జాబు రావాలి అంటే బాబు రావాలి

## అభివృద్ధికి
# చంద్రబాబు బ్రాండ్

● రాష్ట్ర యువతకు 20లక్షల ఉద్యోగాలు

● యువగళం నిధి యువతకు ప్రతీ నెల రూ. 3 : జేసీ అస్మిత్ రెడ్డి

**తాడిపత్రి మేజర్ న్యూస్ :** అభివృద్ధి కి చంద్రబాబు బ్రాండ్ అని జాబ్ రావాలి అంటే బాబు రావాలి అంటూ పట్టణంలోని శ్రీరాములు పేటలో తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి జేసీ అస్మిత్ రెడ్డి మంగళవారం పర్యటించారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీలో భాగంగాజనసేన నియోజకవర్గం ఇంచార్జ్ కదిరి శ్రీకాంత్ రెడ్డి, బిజెపి నాయకుల తో కలిసి కాలనీలో పర్యటించారు. వార్డులో పర్యటిస్తూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను వివరిం చారు.రాష్ట్రంలో యువతను నిరుద్యోగంతో వైసిపి ప్రభు త్వం బలి



చేసిందన్నారు. యువతకు నిరుద్యోగం ప్రారదోలి రాష్ట్ర యువతకు 20లక్షల ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత మన చంద్రన్నది అన్నారు. యువగళం నిధి ద్వారా నిరుద్యోగ యువతకు ప్రతీ నెల రూ. 3వేల రూపాయలు ఇచ్చే బాధ్యత మన తెలుగుదేశం ప్రభుత్వం అన్నారు. అలాగే ఉపాధి కల్పించటం, సంక్షేమం అందించటం ఒక్క చంద్రన్న తోనే సాధ్యం అన్నారు. తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టెందుకు ప్రజలు సిద్ధం గా ఉన్నారు అన్నారు .అలాగే దేశ రాజకీయాల్లో ప్రజల భవిష్యత్తుకు గ్యారం టీ ఇవ్వగల ఏకైక వ్యక్తి మన నారా చంద్రబాబు తెలిపారు. రాబోయే సార్వత్రి క ఎన్నికల్లో లో అభివృద్ధి కోసం సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీని గెలిపిం చాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన నాయకులు, బిజెపి నాయకులు, జెసి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నిమ్మకాయల చిన్న రాజప్పను మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన నాయకులు కాయగూరల లక్ష్మీపతి


నిమ్మకాయల చిన్న రాజప్ప తో మాట్లాడుతున్న జనసేన నాయకులు కాయగూరల లక్ష్మీపతి

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** పెద్దాపురం నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి నిమ్మకాయల చిన్న రాజప్పని జనసేన పార్టీ సీనియర్ నాయకులు కాయగూరల లక్ష్మీపతి, నాయకులు వెన్నెల కృష్ణ, ఆడవాల మంజు పెద్దాపురంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కాకినాడ పార్లమెంట్ నియోజకవర్గం గురించి చర్చించి పిఠాపురం అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు సహాయ సహకారాలు అందించాలని కోరారు.

## టిడిపి అభ్యర్థి గుమ్మనూరు జయరాంకు మద్దతు తెలపండి : గుమ్మనూరు సోదరులు



గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ : గుంతకల్ నియోజకవర్గం గుంతకల్ పట్టణంలో రాజ్ విహార్ లాడ్జి ఓనర్ మాజీ కాంగ్రెస్ లీడర్ పెద్దాయన తిమ్మారెడ్డి మరియు ఆర్ఎంపి డాక్టర్ ప్రభాకర్‌ను గుమ్మనూరు జయరాం సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి కలిసి గుంతకల్లు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గుమ్మనూరు జయరాంకి మద్దతు ఇవ్వవలసినదిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు 17వ వార్డు ప్రతాప్, ముక్కన్న గారి నారాయణ, గుణ, కోడి శీన, మోక సుధా, సంజీవ, కావలి భాస్కర్, లింగ, రామచంద్ర మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## రూ.10వేలు ఆర్థిక సాయం చేసిన గుమ్మనూరు సోదరుడు



**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణం హౌసింగ్ బోర్డులో నివసిస్తున్న నారాయణ, రాజమ్మకు నిన్న మద్దికేర దగ్గర యాక్సిడెంట్ అయినా విషయం తెలుసుకొని గుమ్మనూరు జయరాం సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి లు సాయికృష్ణ హాస్పిటల్ కీ వెళ్లి వారిని పరామర్శించి వారికీ రూ.10వేలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు 17వ వార్డు ప్రతాప్, ముక్కన్న గారి నారాయణ, గుణ, కోడి శీన, మోక సుధా, సంజీవ, కావలి భాస్కర్, లింగ, మరియు పార్టీ కార్యకర్తలు హాస్పిటల్‌కు వెళ్లి పరామర్శించటం జరిగింది.

## పెన్షన్ ఇంటి వద్దనే పంపిణీ చేసేలా చర్యలు తీసుకోండి : క్లస్టర్ ఇన్చార్జ్ ఆనంద రాజులు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ప్రతినెల వాలంటీర్ల ద్వారా పంపిణీ చేస్తున్న పెన్షన్లను వాలంటీర్లు పంచకూడదని కోట్లు వస్తే విధించడం వలన పెన్షన్ పంపిణీ ఆగిపోయింది. వృద్ధులు వికలాంగులు ఇతర పెన్షన్ లబ్ధిదారులకు ఇంటి వద్ద పెన్షన్లు అందించేలా చర్యలు తీసుకోవాలని వాలంటీర్లకు బదులుగా ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని కణేకల్ మండల పరిషత్ అధికారికి కనేకల్ తెలుగుదేశం పార్టీ ప్లాస్టర్ ఇన్చార్జి ఆనంద్ రాజుల ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కలేకుర్తి లాలెప్ప, రైతు డిపో చాంద్ భాషా, బీటీ రమేష్ బాబు, మిల్లు చంద్రశేఖర్ గుప్తా, నాగభూషణం ఈరప్ప నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమలు తీసుకువచ్చి ఉపాధి కల్పిస్తాం

ఎన్నికల ప్రచారంలో అమిలినేని కుటుంబ సభ్యులు



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** శెట్టూరు మండల పరిధిలోని ములకలేడు గ్రామంలో కళ్యాణదుర్గం తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు, సోదరుడు ఎర్రిస్వామి, సోదరి రాధామాధవి, కుటుంబ సభ్యులు పర్యటించి ఇంటింటికి తిరుగుతూ చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే పరిశ్రములు వస్తాయని, పరిశ్రమలు వస్తే మన ప్రాంతంలోని ఎంతో మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు, ఎంతో మందికి ఉపాధి కూడా లభిస్తాయని, అందుకు ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మీ బిడ్డగా ఆశీర్వదించండి

- సీఎం జగనన్న పాలన అపూర్వం
- అవ్వాతాతలపై టీడీపీ కుట్ర
- శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. వీరాంజనేయులు



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన తనను మీ బిడ్డగా ఆశీర్వదించి ఓటువేసి ఎమ్మెల్యే గా గెలిపించాలని వీరాంజనేయులు కోరారు. నార్పల మండలం చామలూరు, నిలువురాయి, కర్ణపుడికి, కురగాని పల్లి, కేశేపల్లి గ్రామాలలో " మన ఊరికి మన వీరా" కార్యక్రమంలో భాగంగా వైయస్సార్ గడపగడపకు ఎన్నికల ప్రచారాన్ని పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబ శివారెడ్డి, పార్టీ నాయకులతో కలసి చేపట్టారు. గ్రామాల్లోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని పుష్పగుచ్ఛాలు అందజేస్తూ ఘన స్వాగతం పలికారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను పలకరిస్తూ, వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. " ఫ్యాన్" గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రభుత్వం నుంచి పొందుతున్న పథకాలు ఏ మేరకు సంతృప్తినిస్తున్నా యి తదితరులు అంశాలు అడిగి తెలుసుకున్నారు. వీరాంజనేయులు మాట్లాడుతూ.. అభివృద్ధికి అడుగడుగునా అడ్డుపడుతున్న టీడీపీ.. చివరకు అవ్వాతాతలపై కూడా కుట్రకు పాల్పడిందన్నారు. చంద్రబాబు నాయుడు పాలనలో సంక్షేమంతో పాటు పేదప్రజలంతా విద్య, వైద్యానికి దూరమయ్యారన్నారు. వైఎస్ఆర్సిపి పాలన చేపట్టినప్పటి నుంచి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. గ్రామాల్లో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైయస్సార్ విలేజ్ క్లినిక్కు, రోడ్లు ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలు జగనన్న ప్రభుత్వంలో చేపట్టినవి కాదా అని టీడీపీని ప్రశ్నించారు. రానున్న ఎన్నికలలో ప్రజలు మళ్ళీ వైసీపీకి పట్టం కట్టబోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులను పరామర్శించిన... దేవినేని ధర్మతేజ



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా కుందుర్పి మండల కేంద్రానికి చెందిన ప్రమాదంలో గాయపడి విశ్రాంతి తీసుకుంటున్న భవన నిర్మాణ కార్మికులు చాపిరి పృధ్వీరాజ్, హరిజన మహేష్లను పర్మార్శించిన తెలుగుదేశం పార్టీ కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి అల్లుడు దేవినేని ధర్మతేజ అనంతరం అనారోగ్యంతో బాధపడుతూ మంచానికే పరిమితమైన జయమ్మ అనే మహిళను పరమార్శించి తెలుగుదేశం పార్టీ, తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.. కార్యక్రమంలో కుందుర్పి తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపించండి

- అమిలినేని సోదరుడు ఎర్రిస్వామి, అల్లుడు రిచి



బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా బ్రహ్మసముద్రం మండలం గుండిగానిపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమైన కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అమిలినేని సోదరుడు అమిలినేని ఎర్రిస్వామి, అల్లుడు రిచి కోరారు. బ్రహ్మసముద్రం మండలం తెలుగుదేశం పార్టీ నాయకులతో కలసి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా పర్యటించి ఓటు వేయాలని అభ్యర్థించారు.

## గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన దండు శ్రీనివాసులు



**శింగనమల మేజర్ న్యూస్ :** శింగనమల మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు బోడపాటి ఆది నరసింహులు అనంతపురంలో నూతన గృహ ప్రవేశం కార్యక్రమానికి హాజరైన తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు దాసరి గంగాధర్, మాజీ ఎంపీటీసీ కుళ్ళాయప్ప, బిసి సెల్ పార్లమెంటు అధికార ప్రతినిధి బండి పరుశురాం, శింగనమలనియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు బెస్త నారాయణస్వామి, అకులేడు మల్లిఖార్జున, దాసరి వెంకటరమణ, ప్రసాద్ నాయక్, వడ్డే పవన్,దండు ప్రకాష్, పుల్లయ్య, రామదాసు తదితరులు పాల్గొన్నారు.

## 30కుటుంబాలు టిడిపిలోకి చేరిక



**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండలం కసాపురం గ్రామం నుండి దాదాపు 30 కుటుంబాలు గుమ్మనూరు జయరాం సోదరులు గుమ్మనూరు శ్రీనివాసులు, గుమ్మనూరు నారాయణస్వామి సమక్షంలో గుంతకల్లు పట్టణంలోని పార్టీ ఆఫీస్ నందు పార్టీలోకి చేరడం జరిగింది. తదనంతరం గుత్తి పట్టణం బాచుపల్లి, కరిడికొండ గ్రామాల నుంచి దాదాపు 50 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు కలవడం జరిగింది.

## ఎన్నికల ఉల్లంఘనలపై అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం

మొదటి పేజీ తరువాయి



తీసుకున్నట్లు తెలిపారు. పబ్లిక్ ప్రాపర్టీ పై 399 కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఎంసిసి ఉల్లంఘన లో భాగంగా అధికారులపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో వారిపై చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఇందులో భాగంగా వాలంటీర్లు, ఎఫ్. పి షాప్ డీలర్లు, ఇతర శాఖలకు సంబంధించి సిబ్బందిపై చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. అనుమతులకు సంబంధించి దరఖాస్తు చేసుకున్న రాజకీయ పార్టీలకు అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 112 దరఖాస్తులు స్వీకరించినట్లు గుర్తు చేశారు. దరఖాస్తులను ఎన్ కోర్ ప్లాట్ ఫామ్ లో నమోదు చేసినట్లు తెలిపారు. ఆన్లైన్ చేసిన తర్వాత నిర్దేశిత సమయం లోపు అనుమతులు మంజూరు జరుగుతుందన్నారు. ఆర్ ఓ కార్యాలయం, తహశీల్దార్ కార్యాలయం, ఉరవకొండలో సింగిల్ విండో డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, నిరంతరం 100 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఐదు మండలాలకు సంబంధించి 5 ఎం సి సి టీమ్స్, ఫ్లయింగ్ స్క్వాడ్స్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. స్టాటిస్టిక్ చెక్ పోస్ట్ సర్వే లెన్స్ టీమ్స్, ఎక్స్పెండిచర్ మానిటర్ టీం, వీడియో సర్వేలెన్స్ , వీడియో వీవింగ్ టీం లను నన్ను ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. క్షేత్రస్థాయిలో అన్ని రకాల సిబ్బంది విధులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల నియమావళి అమలు లోకి వచ్చి 17 రోజులు గడిచిందని, హోమ్ ఓటింగ్ కు సంబంధించి సర్వే పూర్తి అయినట్లు చెప్పారు. డేటాను పరిశీలన చేయడం జరుగుతుందని, ఇందులో 85 ఏళ్లు పైబడిన కేటగిరి, ఫిజికల్ డిజేబుల్ కేటగిరి లను కవర్ చేస్తూ అర్హత కలిగిన దరఖాస్తులను పరిశీలన చేయనున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులను జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో నియమించనున్నట్లు తెలిపారు. వారికి శిక్షణ మొదలు పెడుతున్నామని, ఏప్రిల్ 5, 7, 14వ తేదీలలో శిక్షణ ఇచ్చేందుకు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. మొదటి ఈవీఎం రాండమైజేషన్ ఏప్రిల్ 12న నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందుకోసం ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ సిద్ధం చేసినట్లు గుర్తు చేశారు. ఇందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని, ఫామ్ డిస్పోజల్ కు సంబంధించి ఫామ్ 6, 8 దరఖాస్తులను ఈ నెల 14వ తేదీ వరకు తీసుకుంటున్నట్లు సూచించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఈ ఆర్ ఓ శిరీష, ఉరవకొండ తహశీల్దార్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఇప్పేరు గ్రామంలో బొడ్రాయి ప్రతిష్టాపనకు భూమి పూజ..


బొడ్రాయి ప్రతిష్టాపనకు భూమి పూజ చేస్తున్న గ్రామ పెద్దలు

కూడేరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఇప్పేరు గ్రామంలో బిల్దోను రామనాథ శాస్త్రి ఆధ్వర్యంలో మూడు రోజులపాటు పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అందులో భాగంగా మంగళవారం గణపతి పూజ గంగపూజ గోపూజ లతో పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయని నిర్వాహకులు తెలిపారు. బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా బ్రాహ్మణ వేద పండితుల ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు భూమి పూజ నిర్వహించారు. సాయంత్రం వాస్తు కలస్థాపన, అంకురార్పణ, మహా మంగళ హారతి, తీర్థ ప్రసాద వినియోగం గావించారు. బుధవారం ఉదయం ప్రాతఃకాల పూజతో కార్యక్రమం ప్రారంభమై మహా మంగళహారతి తీర్థప్రసాద వినియోగం, సాయంత్రం బొడ్రాయికి విశేష అభిషేకం, రాత్రి ఆణిముత్యాలు నాటక ప్రదర్శన ఉంటుందని ఇప్పేరు గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తెలిపారు.

## అప్పుల బాధతో రైతు మృతి...


మృతి చెందిన హరిజన సంగప్ప

కూడేరు, మేజర్ న్యూస్ : కూడేరు మండల పరిధిలోని కడదరకుంట గ్రామానికి చెందిన హరిజన సంగప్ప తన పొలంలో చెట్టుకి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య మంజుల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ శివరాముడు తెలిపారు. పంట సాగు కోసం అప్పులు అధికంగా చేసి పంటలు పండకపోవడంతో అప్పుల భారం భరించలేక ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మృతునికి ఇద్దరు ఆడపిల్లలు ఒక కుమారుడు ఉన్నారు.

## హెూంఓటింగ్ పై జాగ్రత్తలు పాటించండి - ఆర్డీఓ రాణిసుస్మిత



కుందుర్పి, మేజర్ న్యూస్ : హెూం ఓటింగ్ పై బిఎల్ఓ జాగ్రత్తలు పాటించాలని కళ్యాణదుర్గం ఆర్డీవో, ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి రాణిసుష్మిత సూచించారు. మండల కేంద్రమైన కుందుర్పి ఎంపీడీఓ కార్యాలయంలో తహసీల్దార్ హనుమంతు ఆధ్వర్యంలో హౌస్ ఓటింగ్ పై బిఎల్ఓలకు మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళ్యాణదుర్గం ఆర్డీవో, నియోజకవర్గ రిటర్నింగ్ అధికారిని రాణిసుష్మిత కళ్యాణదుర్గం ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ వెంకటేశులు, ఎంపీడీవో చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ త్వరలో జరుగుతున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో హెూంఓటింగ్ ప్రవేశపెట్టింది. ఎనభైఐదుసంవత్సరాలు పైబడి ఓటువేయడానికి పోలింగ్ స్టేషన్ కు రాలేని వ్యక్తులకు హెూంఓటింగ్ వర్తిస్తుందన్నారు. సంబంధిత బిఎల్ఓ లు వారి పరిధిలో హెూంఓటింగ్ అవసరమైన వ్యక్తులను ముందుగానే ఎంపిక చేసుకోవాలన్నారు. వికలాంగ శాతం ఉండి పోలింగ్ స్టేషన్ కు ఓటువేయడానికి రాలేని పరిస్థితుల్లో ఉన్నవ్యక్తులకు మాత్రమే హెూంఓటింగ్ వర్తిస్తుందన్నారు. హెూం ఓటింగ్ ఎంపిక పై పాటించాల్సిన విధివిధానాలపై బిఎల్ఓలకు ఆర్డీవో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖఅధికారి తిప్పేస్వామి, మండలంలోని బిఎల్వోలు పాల్గొన్నారు.

## రైతు రుణాలు రీ షెడ్యూల్‌కి వడ్డీ మాత్రమే కట్టించుకోవాలని ఏపీ రైతు సంఘం డిమాండ్



కనేకల్లు, మేజర్ న్యూస్ : రైతులు ఆంధ్ర బ్యాంకు నుండి పంట రుణాలు తీసుకున్న రైతులకు రుణాలు రీ షెడ్యూల్ వడ్డీ మాత్రమే కట్టించుకొని రెన్యువల్ చేయాలని ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి జై చంద్ర రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక యూనియన్ బ్యాంకు ముందు మంగళవారం రైతులతో కలిసి నిరసన వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి జై చంద్ర రెడ్డి మాట్లాడుతూ ఏడాది సరైన సమయానికి వర్షాలు పడకపోవడం వలన రైతులు తీవ్రంగా పంట నష్టపోయారని యూనియన్ బ్యాంకు వారు రుణాల తీసుకున్న రైతుల నుండి వడ్డీ మాత్రమే కట్టించుకుని రుణాలు రీ షెడ్యూల్ చేయాలని బ్యాంకు అధికారులకు విన్నవించారు. కనేకల్ నందు గ్రామీణ బ్యాంక్ మరియు స్టేట్ బ్యాంక్ నందు రుణాల తీసుకున్న రైతుల వద్ద వడ్డీ మాత్రమే కట్టించుకుని రీ షెడ్యూల్ చేస్తున్నారు కానీ ఒక్క యూనియన్ బ్యాంక్ మాత్రమే అసలు వడ్డీ కట్టించుకుని రీ షెడ్యూల్ చేయడం వలన రైతులు డబ్బుల కోసం నానా తంటాలు పడుతూ మధ్యవర్తుల ద్వారా వడ్డీలకు తెచ్చుకొని నష్టపోతున్నారన్నారు. పంట నష్టపోయిన రైతులను వడ్డీ మాత్రమే కట్టించుకొని అన్ని బ్యాంకుల మాదిరే యూనియన్ బ్యాంకు వారు కూడా రీ షెడ్యూల్ చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కోరి నాగరాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జననేత జగన్ బస్సు యాత్రకు అపూర్వ ఆదరణ

### - మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి



ఉరవకొండ, మేజర్ న్యూస్ : 2024 సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా వైకాపా వ్యవస్థాపక అధ్యక్షులు, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఉమ్మడి అనంత జిల్లాలో చేపట్టిన బస్సు యాత్రకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభించిందని మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి సంతృప్తి వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే పార్టీ శ్రేణులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్ తన ఐదేళ్ల పాలనలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కృషి చేశారని, అందుకే ఆయన పట్ల ప్రజలు తమ వంతు విశ్వాసం వ్యక్తం చేస్తూ ఆయన పట్ల ఆదరాభిమానాలను వ్యక్తం చేస్తున్నట్లు కొనియాడారు. దీంతో పార్టీ పట్ల ప్రజలకు మరింత మరుగైన ఆదరణ పెరిగిందని సంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా మహిళలు యాత్రకు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయడం వైకాపా విజయానికి సూచికగా పేర్కొన్నారు. ఎమ్మెల్యే గా గెలిచిన పయ్యావుల కేశవ్ ఐదేళ్లు కాలంగా నియోజకవర్గంలో ఎక్కడ కనిపించలేదని, ఎన్నికల సమయంలోనే ఆయనకు ప్రజలు గుర్తుకు వస్తారని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, పిఏసి చైర్మన్ గా ప్రజల సమస్యలను పరిష్కరించిన పాపాన పోలేదని విమర్శించారు. తమ పాలనలో కనీసం ఒక్క తాగునీటి ప్రాజెక్టు తీసుకొచ్చావా అని ప్రశ్నించారు. ఉరవకొండ ప్రజల దాహార్తిని తీర్చేందుకు తాను ప్రభుత్వంతో మాట్లాడి రూ.50కోట్ల నిధులు ఉదిరిపికొండ నుంచి ఉరవకొండ వరకు తాగునీటి పైప్ లైన్ మంజూరు చేయించానని, పనులను అడ్డుకున్నది నీవు కాదా అని మండిపడ్డారు. నియోజకవర్గంలో రూ.3వేలకోట్ల సంక్షేమ పథకాలు, రూ.800కోట్ల అభివృద్ధి పనులు చేపట్టామని, మమ్మల్ని విమర్శించే నైతిక అర్హత కేశవ్ కు లేదని తెలిపారు. ప్రజలకు , ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉన్న వాలంటీర్ల వ్యవస్థ పై ఎన్నికల కమిషన్ కు పరోక్షంగా ఫిర్యాదు అందించిన పాపం తమదేనని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షులు వీరన్న, మాజీ ఎంపీపీ చందా చంద్రమ్మ, పార్టీ పట్టణ అధ్యక్షులు ఏసి ఎర్రి స్వామి, పార్టీ సమన్వయకర్త మూలగిరిపల్లి ఓబన్న, కురుబ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కొడికి గోవిందు, ఉరవకొండ ఉపసర్పంచ్ వన్నప్ప, వేమన్న, చిన్న బీమా, జయ రాములు తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బ ప్రాణాంతకం.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మొదటి పేజీ తరువాయి

ఉంటే చల్లని ప్రదేశంలో సేదతీరాలని, ఆలస్యం చేయకుండా మెరుగైన వైద్యం కోసం దగ్గరలో ఉన్న వైద్యుని సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు. ఉపాధి కూలీలకు తాగునీటి సౌకర్యం, నీడ సౌకర్యము ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రాలు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పని వేళలు ఉండే విధంగా ఐసిడిఎస్ అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రతి అంగన్వాడి కేంద్రంలో సురక్షిత త్రాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉంచాలని, చిన్నపిల్లల తల్లులకు ఎండ తీవ్రతకు గురికాకుండా ఏ విధమైన జాగ్రత్తలు పాటించాలో అనే అంశాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రతి ఆర్టీసీ బస్సులలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచుకోవాలని ఆర్టిసి అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని బస్టాండ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సురక్షితమైన త్రాగునీరు అందించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ విజయ్ కుమార్, జిల్లా వైద్యాధికారి కృష్ణారెడ్డి,డ్వామా పిడి విజయ ప్రసాద్, విద్యాశాఖ ఏడి నాగరాజు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మల్లికార్జున, ఐసిడిఎస్ పిడి లక్ష్మీ కుమారి, డిఆర్డిఏ పిడి నరసయ్య, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ అధికారి శివారెడ్డి, పబ్లిక్ హెల్త్ ఇంజనీరు, ఇతర శాఖ అధికారులు పాల్గొన్నారు.

## రూ.2 లక్షల70వేల నగదు పట్టివేత

### – సీఐ శ్రీనివాసులు

### ఎస్పీ ఆదేశాల మేరకు ప్రతి వాహనాన్ని తనిఖీ చేసిన రాయదుర్గం పోలీసులు



రాయదుర్గం, మేజర్ న్యూస్ : ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రాయదుర్గం పట్టణంలోని వాహనాలు తనిఖీ చేస్తుండగా ఎటువంటి ఆధారాలు లేక రూ.2,70,000ల నగదును స్వాధీనం చేసుకున్నట్లు రాయదుర్గం సీఐ శ్రీనివాసులు పేర్కొన్నారు. సీఐ వివరాలు ఇలా ఉన్నాయి. రాయదుర్గం పట్టణంలోని కనేకల్ రోడ్డు అరబిక్ కాలేజ్ ఎదురుగా ఎఫ్ ఎస్ టి టీం, బిఎస్ఎఫ్ సిబ్బందితో పాటు ప్రతి వాహనాన్ని తనిఖీ చేస్తుండగా దబ్బడి ఉమేష్, అనే వ్యక్తి నుండి తన ద్విచక్ర వాహనంలో రూ.2,70,000లు తీసుకు వెళుతుండగా అతని వద్ద నగదును స్వాధీనం చేసుకుని, ఎలాంటి ఆధారాలు లేనందువలన జిల్లా ఉన్నత అధికారులకు నగదును పంపినట్లు సీఐ తెలిపారు.

## వేధింపుల పర్వం ఆపండి

మొదటి పేజీ తరువాయి



ఎంతో బాధ్యత ఎంతో సేవకు ప్రతిరూపమని అలాంటిది ఇక్కడ పరిస్థితి అత్యంత దారుణంగా మారిందని దీంతో విధులు నిర్వహించేందుకు తాము తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నామని వారు ఆందోళన వ్యక్తం చేశారు. తమకు కనీస గౌరవం కూడా అందించకుండా తీవ్ర వేధింపులతో నిత్యం సూటిపోటి మాటలతో అనునిత్యం వేధిస్తున్నారంటూ కన్నీటి పర్యంతమయ్యారు. దీంతో ఒక హౌస్ సర్జన్ ఆత్మహత్యయత్నానికి పాల్పడినట్లు మంగళవారం పెద్ద ఎత్తున దుమారం జరిగిందని దీంతో తీవ్ర ఆవేదన చెందినవారు ఆసుపత్రి సూపరింటెండెంట్ ను కలిసి తమ గోడును వెల్లబోశారు. వృత్తిని దైవ వృత్తిగా భావించే దేవాలయం లాంటి ఆసుపత్రిలో ఇలాంటి నికృష్ట చేష్టలు జరుగుతుండడం దౌర్భాగ్యం అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో స్పందించిన ఆసుపత్రి సూపరింటెం డెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు వారికి ప్రత్యేకంగా కమిటీని వేస్తున్నామని కమిటీ సభ్యులుగా డాక్టర్ ఆత్మారాం, డాక్టర్ వైద్యనాథ్, డాక్టర్ సునీత వ్యవహరిస్తారని ఆయన తెలియజేశారు.



## రానున్న కాలంలో వైసీపీ ఖాళీ అవుతుంది

మొదటి పేజీ తరువాయి

తీసుకుని రావడానికి మేము ఎంత కష్టపడ్డామన్నది గ్రామంలో మొత్తం చూశారన్నారు. ఆ రోజు ప్రకాష్ రెడ్డి వచ్చి సహకరించాలని అడిగితే సొంత డబ్బు ఖర్చు పెట్టుకుని గెలిపించామన్నారు. కానీ తీరా గెలిచిన తరువాత ఎమ్మెల్యేతో పాటు వారి సోదరుల తీరు చూసి తమకు చాలా బాధ కల్గిందన్నారు. మాకు ఏదైనా మంచి చేయకపోగా.. ఎన్నో కోల్పోవాల్సి వచ్చిందన్నారు. అందుకే పార్టీ మారినట్టు వారు తెలిపారు. మరోవైపు మాజీ మంత్రి పరిటాల సునీత మాట్లాడుతూ ఎవరైనా శత్రువులను దెబ్బ తీస్తారు కానీ.. ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి నమ్మి అండగా ఉన్న సొంత పార్టీ నాయకుల్నే ఇబ్బంది పెట్టారన్నారు. అందుకే గతంలో ఎప్పుడూ లేని ఈ విధంగా వలసలు కనిపిస్తున్నాయని అన్నారు. ఇంకా రానున్న రోజుల్లో ఈ వలసలు చూస్తారన్నారు. పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం ఉంటుందన్నారు. పార్టీలోకి చేరిన వారిలో టి.సుబ్బారెడ్డి, ఎమ్.ఆనంద్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, అక్కుల రెడ్డి, ప్రకాష్ రెడ్డి, ఎం.శ్రీరామిరెడ్డి, హనుమంత రెడ్డి, మహానంద రెడ్డి, గడ్డం లోకేష్ రెడ్డి, ఏ.అనిల్, మంద రమేష్, మంద గోవింద్, మంద ప్రసాద్, మంద రామాంజనేయులు, మల్లెం విజయ్, మల్లెం వినోద్, వరికూటి పోతులయ్య తదితర 20కుటుంబాలవారు వారు ఉన్నారు. అలాగే నాయీ బ్రాహ్మణులు కూడా మర్యాద పూర్వకంగా కలసి తమ మద్దతును తెలియజేయడం జరిగింది.

## రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

### మన మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి : అమిలినేని యశ్వంత్



అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు జయనగర్ కాలనీలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు తనయుడు అమిలినేని యశ్వంత్ బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం, ఎన్నికల ప్రచారంలో భాగంగా కాలనీలో డ్రైనేజిలు సరిగా లేక మురుగు నీరు రోడ్లమీద పారుతున్న వాటిని పరిశీలించారు. ఆయన కాలనీలో పర్యటించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం మున్సిపాలిటీని నిర్వీర్యం చేసిందని, అభివృద్ధికి ప్రధాత అయినా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేసుకోవాలని, అలాగే మన కళ్యాణదుర్గం టిడిపి బిజెపి జనసేన కూటమి అభ్యర్థి సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అట్టహాసంగా మెట్టు తనయుడు విశ్వనాథ జన్మదిన వేడుకలు

### భారీ సంఖ్యలో పాల్గొన్న మెట్టు అభిమానులు...



రాయదుర్గం మేజర్ న్యూస్ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవింద్ రెడ్డి తనయుడు, యువ నాయకుడు మెట్టు విశ్వనాథ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. రాయదుర్గం పట్టణంలోని మెట్టు విశ్వనాథ్ నివాసంలో వేల సంఖ్యలో కార్యకర్తలు ప్రజలు మెట్టు అభిమానులు పాల్గొని మెట్టు విశ్వనాథ్ కు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మెట్టు విశ్వనాథ్ అభిమానులను ఉద్దేశించి మాట్లాడుతూ.. నా జన్మదిన వేడుకలకు పార్టీలకు మతాలకు కులాలకు అతీతంగా పెద్ద సంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలపడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. మీ అభిమాన రుణాన్ని ఎన్నటికీ తీర్చుకోలేనని పేర్కొన్నారు. కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉండి కృతజ్ఞత భావంగా ఉంటానని ఆయన అన్నారు. అనంతరం కార్యకర్తలకు భోజన వసతి కల్పించారు.



## ఇమామ్లకు- మౌజానులకు రంజాన్ తోఫా పంపిణీ

మొదటి పేజీ తరువాయి

ఫయాజ్ భాషా సేవా ట్రస్ట్ తరపున ప్రతి సంవత్సరం ఇమామ్లకు, మౌజానులకు రంజాన్ తోఫా పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని ఫయాజ్ భాష సేవ చేయడం కోసమే ఆయన పుట్టాడని ఆ అల్లా దీవెనలు ఎల్లవేళలా ఆయురారోగ్యాలు తో ఎల్లవేళలా ఉండాలని కొనియాడారు. తన సేవ ముస్లింలకి అంకితం కాకుండా కులమతా లకు అతీతంగా గా బడుగు బలహీన వర్గాల పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ సేవే పరమావధిగా సేవ కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళ్తున్నారని అన్నారు. ఫయాజ్ భాష మీడియాతో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఇమామ్లకు- మౌజానులకు రంజాన్ తోఫా పంపిణీచేయడం జరిగిందన్నారు.ఫయాజ్ భాషా ట్రస్ట్ ద్వారా టీవీ పేషెంట్లకు పౌష్టికాహారం, ఉచిత రక్త పరీక్ష కేంద్రం, నిరుపేదలకు ఉచితంగా ఇళ్ల పట్టాల పంపిణీ, క్యాన్సర్ బాధితులకు ఆర్థిక సాయం ఇలా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడం నాకు ఆ అల్లా ఇచ్చిన వరం అని అన్నారు. ఫయాజ్ బాషా ట్రస్ట్ నిరుపేదలకు ఎప్పటికీ అండగా ఉంటుందని తెలిపారు. అలాగే ప్రతి ఒక ముస్లిం సోదరులు రాబోయే రంజాన్ పండుగని సుఖ సంతోషాలతో కుటుంబ సమేతంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు, వక్ బోర్డ్ కమిటీ సభ్యులు, ఫయాజ్ భాషా ట్రస్ట్ సభ్యులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చేనేతల అభివృద్ధి టిడిపి తోనే సాధ్యం

- చేనేతలకు అండగా నిలిచింది టిడిపి నే
- చేనేతల్ని ఆదుకున్నది.. ఆదుకునేది టీడీపీ మాత్రమే
- ఉచిత విద్యుత్, ముడిసరకుపై సబ్సిడీ ఇస్తాం
- ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్, వైసీపీలో ఉన్నవారు టీడీపీలోకి వస్తున్నారు
- ఇదంతా ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సోదరుల నిర్వాకం వలనే
- ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి పరిటాల సునీత
- పలువురు వైసీపీ సీనియర్ నాయకులు, పార్టీలో చేరిక



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** చేనేత కార్మికులను గతంలో ఆదుకున్నది.. రేపు ఆదుకోబోయేది తెలుగుదేశం పార్టీ మాత్రమేనని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె అనంతపురం రూరల్ మండల పరిధిలో రెండవ రోజు పర్యటించారు. సిండికేట్ నగర్, రాచానపల్లి, ఎస్సీ కాలనీ, దోబీ కాలనీ, బీఎన్ఆర్ కాలనీ, అక్కంపల్లి, ఎన్ఆర్ కాలనీ, వైఎస్ఆర్ కాలనీ, ధర్మభిక్షం కాలనీ, సదాశివ నగర్ తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాలనీలకు వచ్చిన సునీతకు స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. రంజాన్ మాసం నేపథ్యంలో ముస్లింలతో కలసి ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ ఎన్నికల ముందు ఎమ్మెల్యే ఇచ్చిన హామీలు ఏవైనా నెరవేర్చారా అని ప్రశ్నించారు. అబద్ధపు హామీలు, సానుభూతి మాటలు మాట్లాడుతూ ఎమ్మెల్యే అయిన ప్రకాష్ రెడ్డి ఏ రోజు ప్రజా సమస్యల పై స్పందించిన దాఖలాలు లేవన్నారు. అందుకే ఇప్పుడు ప్రజలంతా ఆయనకు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ముఖ్యంగా రూరల్ కాలనీల్లో చేనేత కార్మికులు ఎక్కువ మంది ఉన్నారని.. వారి ఇబ్బందులు కూడా తమకు తెలుసునన్నారు. గతంలో ముడిసరుకు పై ఉన్న సబ్సిడీని ఎత్తివేశారన్నారు. వారికి జీఎస్టీ రూపంలో అదనపు భారం పడి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అందుకే టీడీపీ అధికారంలోకి వచ్చాక.. మగ్గం ఉన్న చేనేతలకు 2వందల యూనిట్లు, మరమగ్గాలు ఉన్నవారికి 500 యూనిట్ల ఉచిత విద్యుత్తు అందిస్తున్నట్టు చెప్పారు. ముడి సరుకు కొనుగోలుకు రాయితీలతో పాటు రుణాలు మంజూరు చేస్తామన్నారు. చేనేత వస్త్రాలపై జీఎస్టీ రద్దు చేస్తామన్నారు. జనాభా ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో కామన్ వర్కింగ్ షెడ్ల నిర్మాణం కూడా చేస్తామని వివరించారు. అలాగే దురదృష్టవశాత్తు ఆత్మహత్య చేసుకున్న చేనేత కుటుంబాలకు 10 లక్షల పరిహారం ఇస్తామని చెప్పారు. మరోవైపు బీజేపీతో పొత్తు కారణంగా ముస్లింలు ఒకింత ఆందోళనలో ఉన్నారని.. వారు ఏమాత్రం అపోహ పెట్టుకోవద్దన్నారు. 2014-19వరకు బీజేపీతో పొత్తులో ఉన్నామని.. కానీ ఏరోజు ముస్లింలకు ఇబ్బందులు కల్గలేదన్నారు. పైగా చంద్రబాబు ముస్లింల కోసం అనేక సంక్షేమ పథకాలు, మసీదులు, ఈద్గాల మరమ్మతులకు నిధులు కేటాయించారన్నారు. మీకు ఎవరైనా ఏదైనా ఇబ్బంది కలిగించాలన్నా .. రాప్తాడులో పరిటాల కుటుంబాన్ని దాటుకుని పోవాలన్నారు.

### టీడీపీలో చేరిన వైసీపీ సీనియర్ నాయకులు

ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సోదరుల తీరు వలన ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్, వైసీపీలో ఉన్న వారు కూడా టీడీపీలో చేరుతున్నారని సునీత అన్నారు. సిండికేట్ నగర్ కు చెందిన సీనియర్ నాయకులు సాయి కుమార్, చాకలి సూరి, నవీన్, చంద్రమౌళి రెడ్డి (బాబు), కురుబ లక్ష్మీనారాయణ, రంగన్న తదితరులు టీడీపీలో చేరారు. మాజీ మంత్రి పరిటాల సునీత వారికి కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ టీడీపీ హయాంలో తాము స్వేచ్ఛగా పనులు చేసుకున్నామని.. కానీ వైసీపీ వచ్చిన తరువాత మా పార్టీ అయినప్పటికీ ఏ పని చేసుకోలేకపోతున్నామన్నారు. సొంత పార్టీ వారే తమను ఇబ్బందులకు గురి చేశారని వారు అన్నారు. మరోవైపు సునీత మాట్లాడుతూ బాలక్రిష్ణ మీద అభిమానంతో ఫోటో వేసుకుంటే కూడా వైసీపీ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీలో ఉన్నా.. కొందరు బాలక్రిష్ణను అభిమానిస్తుంటారని..అలాంటి వారిపై కూడా కక్ష కట్టే పరిస్థితి వచ్చిందన్నారు. అందుకే ఎప్పుడూ టీడీపీ జెండా వైపు చూడని వారు కూడా ఇప్పుడు తమ పార్టీలోకి వస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో ఇంకా ఇలాంటి వలసలు ఉంటాయన్నారు.

## ఎన్డీఏ కూటమి అభ్యర్థిని గెలిపిద్దాం

### - ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి



రాయదుర్గం మేజర్ న్యూస్ : త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి కాల్వ శ్రీనివాసులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు బిజెపి నాయకులకు రాయదుర్గం బిజెపి నాయకులు, ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి అన్నారు. రాయదుర్గం పట్టణంలోని బిజెపి కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాపు రామచంద్రారెడ్డి పాల్గొని, కార్యకర్తలను ఉద్దేశిం చి మాట్లాడుతూ త్వరలో జరగబోయే ఎన్నికల్లో బిజెపి జనసేన తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీలతో గెలిపించాలని, రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి, కేంద్రంలో నరేంద్ర మోడీ మూడోసారి ప్రధానమంత్రిగా ప్రజలు ఎన్నుకుంటున్నట్లు ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర నిధులతో రాష్ట్ర అభివృద్ధి చేసినట్టు గొప్పలు చెప్పుకుంటున్నారని, రాష్ట్రంలో నాడు నేడు కార్యక్రమాలకు, రైతు భరోసా, హెల్త్ కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం నిధులతో రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటూ పబ్బం గడుపుతుందని రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి అన్నారు. గతంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ప్రతిపక్ష నాయకులపై విమర్శ ప్రతి విమర్శలు చేసుకోవడం సమంజసమేనని, అయితే కొంతమంది మాట్లాడే కి రాణి అభ్యర్థి నాపై బురద జల్లే విషయాలు చెప్పడం విడ్డూరం ఉందన్నారు. ఆరు సంవత్సరాలు ఎమ్మెల్సీ గా ఉండి, ఎమ్మెల్యేగా, ఏపీఐసీసీ చైర్మన్గా మెట్టు గోవిందరెడ్డి అధికార పార్టీలో ఉండి కూడా ఏ ఒక్క అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని, రాయదుర్గం ప్రజలకు గోవింద్ రెడ్డి చేసింది ఏమీ లేదని ఆయన అన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో మెట్టు గోవిందరెడ్డిని రాయదుర్గం నియోజకవర్గం ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించి కూటమి అభ్యర్థి కాల్వ శ్రీనివాసులకు పట్టం కట్టడం ఖాయమని ఆయన దోషం చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్లను సచివాలయ సిబ్బంది ఇంటివద్దకే పంపిణీ చేయాలి



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం టీడీపీ, జనసేన బీజేపీ ఉమ్మడి అభ్యర్థి అయినటువంటి గుమ్మనూరు జయరాం ఆధ్వర్యంలో మంగళవారం ఎంపీడీపీ కార్యాలయంలో ఎంపీడీఓను, మునిసిపల్ కార్యాలయమలోని కమిషనర్ను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు గుమ్మనూరు నారాయణ స్వామి , టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిఎస్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ వృద్ధులకు పెన్షన్లు వారికి సచివాలయంలో ఉన్న సిబ్బందితో ప్రతి గ్రామంలోనూ పట్టణంలోని ఇంటింటికి వెళ్లి సచివాలయ సిబ్బంది ఇవ్వాలని, అలాగే వికలాంగులు, వృద్ధులు ఆఫీస్ కార్యాలయాలాకి రాలేరు కాబట్టి అధికారులు ఆ సిబ్బంది వెళ్లి వారికి అందజేయాలని అధికారులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ముక్కన గారి గుణశేఖర్, 8వ వార్డు ఇంచార్జ్ కోడి సీన, 9వ వార్డ్ ఇంచార్జ్ మాజీ కౌన్సిలర్ లక్ష్మి నారాయణ, 4వ క్లస్టర్ సంజీవ్, మాజీ కౌన్సిలర్ సిమెంట్ నారాయణ, మోకా సుధా, ముక్కన్న గారి రామచంద్ర, ఉడదాల ప్రకాష్, ఉడదాళ శివ, చిప్పగిరి ప్రతాప్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## సంక్షేమం అభివృద్ధి కావాలంటే టిడిపిని గెలిపించండి



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** సంక్షేమము, అభివృద్ధి కావాలంటే టిడిపిని గెలిపించండి అని బెలుగుప్ప తండాలో మంగళవారం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మల్లికార్జున, పెద్ద తిప్పయ్య, మాజీ సర్పంచ్ వన్నూరు స్వామి పాల్గొన్నారు. అనంతరం తండాలోని టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజల ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత, అర్హులైన ప్రతి ఇంటింటికి 3 ఉచితగ్యాస్ సిలిండర్లు, రైతులకు సంవత్సరానికి 20000 రూపాయలు ప్రతి నిరుద్యోగ విద్యార్థికి 3000 రూపాయలు ప్రతి ఇంటింటికి కులాయి వేయించి అనువిధాల ఆదుకుంటామని ప్రజలకు భరోసా ఇచ్చారు. 45 రోజుల్లో జరిగే ఎన్నికలలో చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా, కేశవ్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఇంటింటి కరపత్రాలు ఇచ్చి అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో చంద్ర నాయక్, గోవింద నాయక్, మున్నా నాయక్, ఈశ్వర్, రామాంజనేయులు, సిరిపురం నాగరాజు, మంజు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## తిరిగి టీడీపీ గూటికి చేరిన కేటీ ముత్యాలప్ప

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మండలం ముద్దినాయనపల్లి గ్రామానికి చెందిన కేటీ ముత్యాలప్ప కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు సమక్షంలో తిరిగి తెలుగుదేశం పార్టీలోకి చేరారు. ఆయనతో పాటు 10 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. దీంతో అమిలినేని సురేంద్రబాబు వారిని తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ ఉన్నతి కోసం కృషి చేయాలని కోరారు.

## వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి చేరిన 15 కుటుంబాలు



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి భారీగా చేరికలు. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం పట్టణం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు క్యాంప్ కార్యాలయంలో అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మండలం కుర్లపల్లి గ్రామానికి చెందిన 15 దళిత కుటుంబాలు బొజ్జన్న, కిరణ్, శివకృష్ణ, రామ్ చరణ్, గురు, రఘువర్మ, గోపాల్, వనిత, లక్ష్మీ, పద్మావతి వైసీపీ పార్టీని వీడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు సమక్షంలో పార్టీ కండువాలు కప్పుకుని తెలుగుదేశం పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులకు సంక్షేమ అభివృద్ధి పథకాలను అందించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి దక్కుతుందని తెలిపారు. దళితులకు ఉన్నత స్థానాన్ని కల్పించి మరింత అభివృద్ధి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణునికి నిత్యావసర వస్తువులు వితరణ



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం 3వ రోడ్డు లో అద్దె ఇంటిలో నివసిస్తునటువంటి మధుసూదన్ రావు అనే పేద బ్రాహ్మణుడు 3వ రోడ్డు లోని షిరిడి సాయి బాబా మందిరంలో ప్రసాదం తయారు చేసే పనితో జీవనం సాగిస్తునాడు. ప్రమాదవ శాత్తు అప్పుడే తయారు చేసిన వేడి వేడి పొంగల్ ప్రసాదం అతని కాలు మీద పడడం తో కాలు పూర్తిగా కాలి అతను ఇంటికే పరిమితం అయ్యాడు. జీవనాధారం కష్టం అవ్వడం తో అతని కుమార్తె సహాయం కొరకు సాయి ట్రస్ట్ ను సంప్రదించగా వారికి ఐదు నెలలకు నెలలకు సరిపడా బియ్యం, కందిపప్పు, నూనే, మొదలగు 25వేల రూపాయల విలువ చేసే ఇతర నిత్యావసర వస్తువులతో పాటు 5వేల రూపాయల ఆర్థిక సాయం అందించమని సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయసాయి కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి రామకృష్ణ, కరణం కళ్యాణ్, అంబటి అఖిల్ ,బాలాజీ శర్మ, సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయసాయి కుమార్, ప్రవీణ్ యూట్యూబర్ తదితరులు ఆర్థిక సాయం అందించారులి

## తాగునీటి సమస్య తీర్చాలని ఎంపీడీవోకు వినతి

నల్లమాడ, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని బ్యాంకు వెనుకవైపు నున్న అనేక కుటుం బాల వారు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారని, ఎద్దుల వాండ్లపల్లి తండా తో పాటు పందు పలు గ్రామాల లో పారిశుధ్య సమస్య తీవ్రంగా ఉందని వెంటనే తాగునీటి సమస్య తో పాటు పారిశుధ్య సమస్యను పరిష్కరించాలని ఎంపీడీవో మహమ్మద్ దౌలాకు సిపిఐ మండల కార్యదర్శి వెంకటరమణ ఇతర నాయకులు వినతి పత్రం అందజేశారు. వేసవి కాలం కావడంతో ప్రజలు నీటి కోసం అనేక ఇిప్పలు పడుతున్నారని తాగునీటి సమస్యను లేకుండా చర్య చేపట్టా లని ఎంపీడీవోకు విన్న వించారు. లేనిపక్షంలో కాలనీవాసులతో కలిసి నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.



# బుక్కపట్నం మండలంలో వైకాపాకు భారీ షాక్..

### – సర్పంచ్‌తో సహా 300 మంది టీడీపీలో చేరిక



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** ఎన్నికల ముంగిట అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి బుక్కపట్నం మండలంలో భారీ షాక్ తగిలింది. మండలంలోని గ్రామ సర్పంచ్ జ్యోతి ఆధ్వర్యంలో దాదాపు 300 మంది తెలుగుదేశం పార్టీలో చేరారు. మంగళవారం మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి పల్లె సింధూర, హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి పార్థసారథి, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్ తదితరులను గ్రామస్తులు భారీగా ఊరేగించారు. అనంతరం జరిగిన సభలో సర్పంచ్ జ్యోతి, భర్త కృష్ణమూర్తి ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన దాదాపు 300 మంది తెలుగుదేశం పార్టీలో చేరగా వారికి టిడిపి నాయకులు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామ సర్పంచ్ జ్యోతి భర్త కృష్ణమూర్తి సభలో మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించలేని స్థితిలో సర్పంచ్‌గా ఉన్నామని, గ్రామంలోని ప్రజలకు నీటి సమస్యను తీర్చలేనప్పుడు తాము ఎందుకు వైకాపాలో ఉండాలని సహచరులతో చర్చించి తెలుగుదేశం పార్టీలోకి చేరుతున్నామన్నారు. అనంతరం టిడిపి అభ్యర్థి పల్లె సింధూర మాట్లాడుతూ రాష్ట్రంలో వైకాపా అరాచక పాలనకు స్వస్తి పలకాలన్నారు. పాముదుర్తి గ్రామ ప్రజలు చూపిన అభిమానం ఎన్నటికీ మరువలేనన్నారు. అంతకు మునుపు హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి పార్థసారథి మాట్లాడుతూ హిందూపురం పార్లమెంటు వైకాపా అభ్యర్థి మన రాష్ట్రానికి చెందిన అభ్యర్థి కాదని, పక్క రాష్ట్రం, పక్క జిల్లాల నుంచి తీసుకువచ్చిన వారిని చిత్తుగా ఓడించాలన్నారు. అనంతరం మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అన్ని వ్యవస్థలను నాశనం చేసిందని, స్థానిక సంస్థల నిధులను సైతం ప్రభుత్వం పక్కదారి పట్టించిందన్నారు. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి లను డమ్మీలుగా చేశారని, రాష్ట్రం అభివృద్ధి జరగకపోవడానికి జగనే ప్రధాన కారణమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, టిడిపి జిల్లా అధ్యక్షుడు బివి వెంకటరాముడు, ముస్లిం మైనారిటీ నాయకుడు మహమ్మద్ రఫీ, మండల కన్వీనర్ మల్లి రెడ్డి, పుట్టపర్తి పట్టణ కన్వీనర్ రామాంజనేయులు, శ్రీరామ్ రెడ్డి,గాండ్ల విశాలాక్షి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంటకు నీరాజనాలు

### – విస్తృతంగా ప్రచార కార్యక్రమాన్ని కొనసాగిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి – హారతులు పట్టి మహిళలు స్వాగతం



**కదిరి, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం, బిజెపి, జనసేన కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ తలుపుల మండలంలో ఇంటింట ప్రచారం కార్యక్రమంలో మరింత దూకుడుగా తన ప్రచార కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. గ్రామ గ్రామాన పర్యటిస్తూ ప్రజల వద్దకు వెళ్లి వచ్చే ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా తాను పోటీ చేస్తున్నానని సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కంది కుంట వెంకట ప్రసాద్ ఓటర్లను కోరారు. మండలంలోని వేపమానిపేట పంచాయతీలోని పెద్దపల్లి, చదలవాండ్లపల్లి, వేపమానిపేట, దళితవాడ, మామిళ్ల వారిపల్లి, ఊసయ్య వారి పల్లి, సింగనపల్లి గ్రామాలలో ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామాల వద్దకు ఎమ్మెల్యే పార్టీ కందికుంట చేరుకో గానే మహిళలు హారతులు పట్టి స్వాగతించారు.. నాయకులు అభిమానులు పూల మాలలు వేసి ఘన స్వాగతం పలికారు. ప్రతి గడపకు కందికుంట వెంకటప్రసాద్ వెళ్లి ఓటర్లను ప్రజలను ఆప్యాయతగా పలకరిస్తూ ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే మళ్లీ సూపర్ సిక్స్ హామీల ద్వారా ప్రతి కుటుంబానికి లబ్ది చేకూరుస్తామని హామీ ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వం లో అన్ని అరాచకాలే తప్ప అభివృద్ధి శూన్య మన్నారు. తలుపుల మండలంలో ప్రతి గ్రామానికి ప్రతి వీధికి తెదేపా హాయంలో నిధులు మంజూరు చేస్తే వైసీపీ నాయకులు తామే రోడ్లు వేసామని చెప్పుకుంటున్నారని విమర్శించారు. కందికుంట వెంకటప్రసాద్ ప్రచార కార్యక్రమానికి గ్రామాల ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తుంది. ప్రచార కార్యక్రమంలో మరింత దూకుడుగా కందికుంట వెంకట ప్రసాద్ సైతం కొనసాగి స్తూ ముందుకు సాగుతున్నారు. నాయకులు, కార్యకర్తలు సూపర్ సిక్స్ హామీలపై వివరం చాలని సూచించారు. కార్యక్రమంలో తలుపుల మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# క్రైస్తవులకు ప్రత్యేకంగా సూపర్ సిక్స్ పథకాల అమలు

### – రాష్ట్ర టిడిపి క్రిష్టియన్ సెల్ అధ్యక్షులు ఈటెస్వామిదాసు

మడకశిర మేజర్ న్యూస్ : ఉమ్మడి పార్టీల ఆధ్వర్యంలో భవిషత్ లో రాష్ట్రంలో వుంటున్న క్రైస్తవ సోదరు లకు చంద్రబాబు ప్రత్యేకంగా సూపర్ సిక్స్ పథకాలను అందించబోనున్నారని రాష్ట్ర క్రిష్టియన్ సెల్ అధ్యక్షులు ఈటె స్వామి దాసు పేర్కొన్నారు.క్రైస్తవుల కోసం చంద్రబాబు ప్రత్యేకంగా రూపొందించిన సూపర్ సిక్స్ పథకాల పోస్టర్ ను ఉమ్మడి పార్టీల అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్ , మాజీ ఎమ్మెల్యే ఈరన్న ఉమ్మడి పార్టీల సీనియర్ నాయకుల తో కూడి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వామిదాసు మాట్లాడుతూ గతంలో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 277 చర్చలకు 45 కోట్లు ఇచ్చారని తెలిపారు. అంతేకాకుండా విదేశ విద్య కింద క్రైస్తవ పిల్లలకు 68 మందికి ఒక్కొక్కరికి 15లక్షలు ఇవ్వడం జరిగింద న్నారు. దీనికి తోడు జెరూసలేమియాత్ర కు 2500 మందిని పంపగలిగారని చెప్పారు. క్రిస్మస్ పండుగకు క్రిస్మస్ కానుక ఇచ్చేవారని తెలిపారు. మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ చేయడంతో పాటు , సబ్సిడీ లోన్స్ 4300 మందికి ఉపాధి పథకాల ద్వారా వారి జీవితంలో వెలుగు నింపారని చెప్పారు. అయితే జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వా త క్రైస్తవులకు అన్ని రంగా లలో తీరని అన్యాయం చేశా రని ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి క్రైస్తవులే బుద్ధి చెబుతారని ఆరోపించారు. గతంలో బిజెపితో పొత్తు పెట్టుకున్న చంద్రబాబు 11 సంక్షేమ పథకాలు ఇచ్చారని , నేడు క్రైస్తవులకు సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను కూడా ఇవ్వబో నున్నారని తెలిపారు.ఈ 17 సంక్షేమ పథకాలను ప్రతి క్రిష్టియన్ గడప గడపకు తీసుకెళ్తా మని చెప్పారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుంచిటిగ వక్కలిగసాధికారిక కన్వీనర్ పాండురంగప్ప , మాజీ ఎంపీపీ అశ్వత్థామప్ప, మాజీ జెడ్పిటిసి జంగము రహళ్లి రామకృష్ణ యాదవ్ , రైతు సంఘం అధ్యక్షులు రాజగోపాల్,అక్కంపల్లి రంగనాథ్,ఈశ్వర్ సాగర్, క్రిష్టప్ప ,మాజీ మండల కన్వీనరు రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి చేపట్టిన సంక్షేమ పథకాలే ప్రజలకు వరం

**- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి చేపట్టిన సంక్షేమ పథకాలే ప్రజలకు వరంలాగా మారాయని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో 37 వ వార్డు 20వ వార్డు నుండి టిడిపి పార్టీలోని 375 కుటుంబాలు వైఎస్సార్సీపీ పార్టీలోకి చేరాయి. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారందరినీ ఘనంగా ఆహ్వానిస్తూ పార్టీ కండువా ను ఎమ్మెల్యే వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవ్వతాతలకు పెన్షన్లను అందకుండా అడ్డపడుతున్న దుర్మార్గుడు చంద్రబాబు అని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టిన పథకాలపై బురద చెల్లడం టిడిపికి అలవాటైందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును ఓడించి చావు దెబ్బ కొట్టాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం 37వ వార్డు కౌన్సిలర్ చందామూరి నారాయణరెడ్డి, 20వ వాడి ఇంచార్జ్ ఉడుముల రామచంద్ర ఆధ్వర్యంలో పార్టీ చేరికలు జరిగాయి. ఇందుకు వారిని ఎమ్మెల్యే అభినందించారు. ముఖ్యమంత్రి సీఎంగా బాధ్యతలు చేపట్టిన ఈ ఐదు సంవత్సరాలలో పేద ప్రజలకు కొండంత అండగా ఉన్నారని తెలిపారు. నవరత్నాల సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటికి సంక్షేమాన్ని అందించి పేదల జీవితాలలో వెలుగులు నింపడం జరిగిందన్నారు. కుల మతాలకు అతీతంగా




రాజకీయాలకు అతీతంగా అర్హులైన వారందరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందించిందని తెలిపారు. ఏ ప్రభుత్వము కూడా చేయని అభివృద్ధి పనులను మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేయడం వారికి వారే సాటి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చందమూరి నారాయణరెడ్డి, మాజీ కౌన్సిలర్ ఉడుముల రామచంద్ర, శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షులు నీలూరి ప్రకాష్, నాయకులు చాంద్ బాషా, కేశగాళ్ళ కృష్ణ, చందమూరి రాజగోపాలరెడ్డి, నాగభూషణ రెడ్డి, జింక కంబగిరి, మోహన్ రెడ్డి, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ పన్నులతోనే పట్టణ అభివృద్ధి

**- మున్సిపల్ కమిషనర్ రామ్ కుమార్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మున్సిపల్ ఆఫీసుకు చెల్లించాల్సిన పనులతోనే పట్టణ అభివృద్ధి సాధ్యమవుతుందని మున్సిపల్ కమిషనర్ రామ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023-24 సంవత్సరపు పన్నుల సమాచారాన్ని తెలుపుతూ 1/4/2023 నుండి 31/3/2024 వరకు ఆస్తి పన్ను లో 8 కోట్ల 94 లక్షలు రావాల్సి ఉండగా, 6 కోట్ల ఏడు లక్షలు మాత్రమే వసూలు అయ్యాయని, (67.90 శాతము) అదేవిధంగా నీటి పన్నులు 10 కోట్ల 10 లక్షలకు గాను మూడు కోట్ల 99 లక్షలు (39.50 శాతం) మాత్రమే వసూలు అయిందని తెలిపారు. మొండి బకాయిలు, ఇంకనూ పన్నులు చెల్లించని వారు మున్సిపల్ కార్యాలయంలో గాని, సచివాలయాల్లో గాని చెల్లించాలని తెలిపారు. మార్చి-2024 నెలలో ప్రత్యేక టీము వేసి కొంతవరకు పన్నులు వసూలు చేయడం జరిగిందని తెలిపారు. పట్టణ ప్రజలు, వ్యాపారస్తులు మొత్తం పన్నులు చెల్లించి సహకరించాలని తెలిపారు.

# ఆదర్శ పాఠశాలలో

# ఆరో తరగతి ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి

**- ప్రిన్సిపాల్ సర్వేశ్వరి**



**రామగిరి మేజర్ న్యూస్:** ఆదర్శ పాఠశాలలోని ఆరవ తరగతి ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని రామగిరి ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ సర్వేశ్వరి పేర్కొన్నారు. ఆమె మాట్లాడుతూ 2024 - 25 సంవత్సరాలకు ఆరవ తరగతిలో ప్రవేశం కోరే విద్యార్థులు ఓసి, బీసీలు 150 రూపాయలు , ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 75 రూపాయల దరఖాస్తు రుసుము చెల్లించి ఈనెల ఆరవ తేదీ లోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు. ఏప్రిల్ 21వ తేదీన ప్రవేశ పరీక్ష ,మార్కులు ,రిజర్వేషన్ల ఆధారంగా సీట్లు కేటాయించడం జరుగుతుందని ఆమె తెలిపారు . పూర్తి వివరాలకు రామగిరి ఆదర్శ పాఠశాలలను సంప్రదించాలని ఆమె కోరారు. ప్రవేశ పరీక్ష ఐదవ తరగతి స్థాయిలో తెలుగు/ ఇంగ్లీష్ మీడియం లో నిర్వహించబడతాయని, ఈ పాఠశాలలు సిబిఎస్సి కి అనుబంధంగా ఉన్నాయి .ఈ ఆదర్శ పాఠశాలలో బోధనా మద్యమము ఆంగ్లంలోనే ఉంటుందని, ఈ పాఠశాలలో విద్యను అభ్యసించడానికి ఎటువంటి ఫీజులు వసూలు చేయబడవు ఆమె సందర్భంగా తెలియజేశారు.

# బాలికలు చదువు పట్ల శ్రద్ధతో ఉంటే, మంచి జీవితం లభిస్తుంది

**- ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు నాగరత్న**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** బాలికలు చదువు పట్ల శ్రద్ధతో ఉంటే, మంచి జీవితం లభిస్తుందని ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షులు నాగరత్న, ఉపాధ్యక్షురాలు ఆదిలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా వారు మండల పరిధిలోని మోటుమర్ల గ్రామంలో గల కస్తూరిబా బాలికల విద్యాలయం, చెన్నై కొత్తపల్లి మండలంలోని కస్తూరిబా విద్యాలయములలో సమాజం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు, చదువు పట్ల పాటించాల్సిన పద్ధతులపై వారు అవగాహన సదస్సులు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో బాలికలపై దాడులు జరుగుతున్నాయని, ఆ దాడులను ఎదుర్కొనే శక్తిని అలవర్చుకోవాలని, సమాజం పట్ల మంచి, చెడులు తెలుసుకొని నడుచుకోవాలని తెలిపారు. అదేవిధంగా బాలికల పట్ల గుడ్ టచ్, బ్యాడ్ టచ్లను కూడా వివరించడం జరిగిందని తెలిపారు. చదువుకు పేదరికం ఎప్పుడూ అడ్డు రాదని, నిష్టతో, తపనతో, శ్రద్ధతో, కష్టపడి చదివినప్పుడే చదువుకు సార్థకం లభిస్తుందని తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తులతో బాలికలు స్నేహం చేయరాదని, దానివల్ల ఎన్నో నష్టాలు ఉన్నాయంటూ కొన్ని ఉదాహరణలు వివరించడం జరిగిందని తెలిపారు. తల్లిదండ్రుల కష్టాలను తెలుసుకొని, చదువు పట్ల శ్రద్ధతో




చదివినప్పుడే, మంచి భవిష్యత్తు వస్తుందని తెలిపారు. తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలకు మంచి పేరు తెచ్చేలా అందరూ చక్కటి విద్యను అభ్యసించాలని వారు తెలిపారు. తదుపరి పట్టణంలోని రాజేంద్రనగర్ లో గల వృద్ధాశ్రమంలో వృద్ధులకు అనగా పురుషులకు షర్టు, లుంగీ, టవలు, ఆడవాళ్లకు చీరలు మొత్తం 40 మందికి పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు రాజ్యలక్ష్మి, పర్వీన్, లక్ష్మీ, గాయత్రి, చంద్రిక, కస్తూరి పాఠశాలల హెడ్మాస్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# 3న పింఛన్ పంపిణీ చేయాలి

**-ఎంపీడీవోకు టిడిపి నాయకులు వినతి**



**ధర్మవరం మేజర్ న్యూస్** ధర్మవరం మండలంలో మూడో తేదీన పేదలకు పింఛన్లు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని ధర్మం ఎంపీడీవో ను టిడిపి నాయకులు కోరారు. మంగళవారం ఎంపీ డీవోను కలసి టిడిపి నాయకులు సమర్పిం చారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మద్దిలేటి మాట్లాడుతూ సామాజిక పెన్షన్లు పంపిణీ చేయడానికి సిబ్బంది ఉన్నప్పటికీ వైసీపీ ప్రభుత్వం కావాలని టిడిపి పై బురద జల్లుతూ అప్రతిష్ట తీసుకురావడానికి కుయుక్తులు పన్నిందన్నారు. ప్రభుత్వ వద్ద ఉన్న నిధులన్నీ కాంట్రాక్టర్లతో కట్టబెట్టి పింఛన్లకు డబ్బులు లేకుండా చేశారన్నారు. కష్టం డబ్బులు లేక టిడిపి పై అబాండాలు చేసిందన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ పోతుకుంట లక్ష్మన్న, మాజీ జడ్పిటిసి మేకల రామాంజనేయులు, టిడిపి మాజీ మండల కన్వీనర్ గుట్లూరు శ్రీనివాసులు, చికిచెర్ల రాఘవరెడ్డి, భాస్కర నాయుడు ఆశ్వర్థ నాయుడు, పాల్గొన్నారు.

# కార్యకర్తలతో పెనుకొండ అభ్యర్థి ఉషశ్రీ చరణ్ సమావేశం



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజక వర్గం పెనుకొండ మండలంలో కార్యకర్తలతో సమావేశం కార్యక్రమంలో భాగంగా దుద్దేబండ పంచాయతీలో మంత్రి శ్రీమతి ఉషశ్రీ చరణ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఉషశ్రీ చరణ్ మాట్లాడుతు పెనుకొండ మండలంలో దుద్దేబండ పంచాయతీకి ఒక విశిష్ట స్థానం ఉంది. గొల్లపల్లి ప్రజల త్యాగ ఫలితమే గొల్లపల్లి రిజర్వాయర్ రావడానికి కారణమని, నీరు ఉన్నదువలనే కియా పరిశ్రమ కూడా వచ్చింది అని, టీడీపి కంచుకోటగా చెప్పుకునే పెనుకొండలో టీడీపి ప్రభుత్వం ఉన్నప్పుడు కూడా ఇక్కడ మన పార్టీ వారే సర్పంచ్, ఎంపిటిసి లుగా నిరంతరం గెలుస్తున్నాము అంటే అందుకు కారణం ఇక్కడ పార్టీ కార్యకర్తలు అందరూ కులాలకు అతీతంగా ఒకే కుటుంబ సభ్యుల వలే కలిసి ఉంటూ వచ్చాము అని ఇప్పుడు కొందరి స్థానిక నాయకుల తీరు వల్ల ఇబ్బందులకు గురి అయ్యామని స్థానిక సీనియర్ నాయకులు, కార్యకర్తలు మంత్రితో తెలియచేయగా అందుకు ఉషశ్రీ చరణ్ గారు మాట్లాడుతూ మనమందరూ వైఎస్సార్ కుటుంబ సభ్యులమని జగన్ అన్న ను గెలిపించుకునే బాధ్యత మనది అని మీకు తోడుగా నేను ఉంటానని బరోసా కల్పిస్తూ అధిక మెజారిటీ దిశగా మనమందరము కలిసి పని చేద్దాం అని కార్యకర్తలలో నూతన ఉత్సాహం నింపారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ నియోజక వర్గం అభ్యర్థి మంత్రివర్యులు కెవి ఉషశ్రీ చరణ్, రాష్ట్ర వాల్మికి కార్పొరేషన్ ఛైర్మెన్ పొగాకు రామచంద్ర, మాజీ మండల కన్వీనర్ కొట్లో పొతిరెడ్డి, పెనుకొండ కౌన్సిలర్ పుష్పం సుధాకర్ రెడ్డి, జెడ్పిటిసి శ్రీరాములు, చంద్రా రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి, మండల కన్వీనర్ నాగలురు బాబు, విద్యార్థి విభాగం నాయకుడు దుద్దేబండ రాము, సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ఒల్లురు నారాయణ రెడ్డి మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మల్లాపల్లి

# వాలంటీర్లు రాజీనామా



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** మండల పరిధి లోని మల్లాపల్లి పంచాయతీకి సంబందించిన వాలంటీర్లు తమ పదవులకు రాజీనామా సమర్పించారు. ఇటీవల ఎన్నికల కమీషన్ ఎన్నికల ప్రచారంలో మరే ఇతర కార్యక్ర మాల్లో పాల్గొనకూడదని ఆదేశాలు ఇవ్వడం తో పంచాయతీ పరిధిలోని 24మంది వాలంటీర్లు ఎంపీడిఓ కార్యాలయంలో రాజీనామా సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ఆకర్శితులై ఈ రాష్ట్రానికి మరోక సారి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి చేయాలన్న లక్ష్యంతో ఆయనకు అండగా నిలబడానికి తమ పదవులకు రాజీనామా చేస్తున్నామని వారు తెలిపారు.

# వృద్ధాప్య, వితంతు పింఛన్లు

# ఇంటి దగ్గరే పంపిణీ చేయాలి

**-ఇంచార్జీ ఎంపిడిఓకు వినతిపత్రం ఇచ్చిన తెలుగుదేశం పార్టీ నాయకులు**



**రొద్దం, మేజర్ న్యూస్ :** ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున, నేరుగా పంపిణీ చేసే కార్యక్రమాల నుంచి వాలంటీర్ వ్యవస్థను తప్పిస్తూ ఎన్నికల కమీషన్ ఆదేశాలు జారీ చేసింది. అందువలన పింఛన్లను సచివాలయ సిబ్బంది ద్వారా తొందరగా పంపిణీ చేయాలని, ఈఓర్డ్ మరియు ఇంచార్జీ ఎంపిడిఓ కేశవరెడ్డికు తెలుగుదేశం పార్టీ నాయకులు, మరియు కన్వీనర్ నరహరి అధ్వర్యంలో లో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సత్య సాయిజిల్లా తెలుగు మహిళా జిల్లా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, నాయకులు చంద్రమౌళి, జిల్లా అధికార ప్రతినిధి రొద్దం నర్సింహులు, నియోజకవర్గ అధ్యక్షులు చిన్నప్పయ్య, తెలుగు యువత రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి పుల్లప్ప చౌదరీ, సింగల్ విండో అధ్యక్షులు ఆంజనేయులు, మాజీ ఎంపీపీ నర్సింహులు, మాజీ సర్పంచ్ అశ్వత్త నారాయణ, బిసి సెల్ జిల్లా కార్యదర్శి వీరాంజనేయులు, మండల ప్రధాన కార్యదర్శి మురళి, టిఎన్‌టియుసి అధ్యక్షులు వాల్మీకి చంద్ర శేఖర్, తెలుగు యువత నాయకులు హరీష్, రుద్ర, సర్పంచ్ నాగరాజు, నాయకులు ఇమామ్, నాగరాజు, తిరుపాల్ నాయుడు, నారాయణ, మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పుట్టపర్తి కాంగ్రెస్ అభ్యర్థిగా దాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి



పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా దాదిరెడ్డి మధుసూదన్ రెడ్డిని ఆ పార్టీ అధిష్టానం ఖరారు చేసింది. మంగళవారం ఈ మేరకు ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కె.సి. వేణుగోపాల్ ఏపీలో అభ్యర్థులను ప్రకటించారు. మధుసూదన్ రెడ్డి పుట్టపర్తి నియోజకవర్గం లోని అమడగూరు మండలం ఏ. కొత్తపల్లికి చెందిన వారు. సామాన్య కుటుంబంలో జన్మించిన ఈయన ఎంబీఏ వరకు విద్యనభ్యసించారు. మొదటి నుంచి వైయస్ రాజశేఖర్ రెడ్డి అభిమాని వైసీపీలో ఉన్న ఈయన ఆ తరువాత వైఎస్ షర్మిల రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా ఎంపిక కాగా అప్పటినుంచి కాంగ్రెస్ లో చేరాడు. కాంగ్రెస్ అభ్యర్థిగా దాజిరెడ్డి మధుసూదన్ రెడ్డి ఎన్నికల బరిలో ఉండనున్నారు.

## చలివేంద్రం ఏర్పాటు



బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండల కేంద్రంలో గ్రామీణ నీటి సరఫరా ఉపవిభాగం ఉద్యోగులు డిఇఇ ఇక్బాల్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా డి ఇ ఇ ఇక్బాల్ మాట్లాడుతూ ఎండలు రోజు రోజుకు పెరుగుతున్నాయని ప్రభుత్వ ఆఫీసులో ప్రధాన రహదారి గల కూడలి లో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏ ఈ వై ఓబులేసు ఏఈఆర్ సోమశేఖర్ నాయుడు జె టీ ఓ ఆర్ మల్లికార్జున సీనియర్ అసిస్టెంట్ జీ లక్ష్మయ్య ల్యాబ్ కే సురేష్ ల్యాబ్ మదన్ మోహన్ ల్యాబ్ బి శ్రీనివాసులు ల్యాబ్ లక్ష్మీబాయి హెల్పర్ ఇమామ్ సాహెబ్ హెల్పర్ నాగప్ప తదితరులు పాల్గొన్నారు

## చంద్రబాబు సీఎం అయితేనే ఉజ్వల భవిష్యత్

**– వైసీపీకి చెందిన 14కుటుంబాలు మాజీ మంత్రి పల్లె సమక్షంలో చేరిక**



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : వైసీపీ ప్రభుత్వంతో ఏ మాత్రం న్యాయం జరగదని కొండకమర్ల పంచాయతీకి చెందిన 14వైసీపీ కుటుంబాలు ఆ పార్టీని వీడి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సమక్షం లో మంగళవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. మంగళవారం బుక్కపట్నం మండలం లోని పాముదుర్తి పంచాయతీ లో నిర్వ హించిన జయహో బిసి సమావేశంలో పలు కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలోకి చేరారు. పార్టీలోకి చేరిన వారికి మాజీ మంత్రి పల్లె టీడీపీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. కొండక మార్ల పంచా యతీలో ఇమ్రాన్, మురళి, నాగరత్నం, గజ్జి బండ తండా కు చెందిన జయ నాయక్, ప్రసాద్ నాయక్, చంద్ర నాయక్ , వెంకటేష్ నాయక్, రాజు నాయక్ , ముడవత్ మంగమ్మ బాయి, కుమావత్ శాంతమ్మ, లక్ష్మీదేవి బాయి,శాంతి బాయి, సాకే బాయా లు టీడీపీలో చేరారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం అభివృద్ధి జరుగుతుందని అన్నా రు. మా పిల్లల భవిష్య త్ కోసం టీడీపీ అధికా రంలోకి రావాలని ఇక్కడ ఎమ్మెల్యేగా పల్లె సింధూర రెడ్డి ఉండాలని వారు తెలిపారు.ఈ కార్య క్రమంలో టిడిపి నాయ కులు మండల కన్వీనర్ జయచంద్ర రాజారెడ్డి డాక్టర్ పొగాకు జాకీర్ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనే యులు, అంజినప్ప, వాల్మీకి నాయకుడు కొండే ఈశ్వరయ్య, ఇర్షాద్ ఖాన్, శాన్వాజ్ టిడిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పింఛన్‌ను ఇళ్ల వద్దనే అందజేసేలా చర్యలు తీసుకోవాలి

తనకల్లు, మేజర్ న్యూస్ : పింఛన్ లబ్ధిదారులకు ఇంటి వద్దకే పెన్షన్ అందేలా చర్యలు తీసుకోవాలని తెదేపా నాయకులు ఎంపీడీవో కార్యాలయంలో వినతి పత్రం అందజే శారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ఉన్నందున వాలం టీర్ల ద్వారా పెన్షన్ ఇవ్వరాదని నిబంధ నను ప్రధాన ఎన్నికల కమిషనర్ ఆదేశాలు ఇవ్వడం జరిగింద న్నారు. వారి వద్ద నుండి సెల్ ఫోన్, ట్యాబ్ లు స్వాధీనం చేసుకుని ప్రత్యామ్నా యంగా సచివాలయ సిబ్బందితో పెన్షన్లు ఇప్పించి లబ్ధిదారులకు ఇంటి వద్దనే పెన్షన్ ఇచ్చేలా చూడాల న్నారు.ఈ కార్యక్రమం లో తెదేపా మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, మహిళా కన్వీనర్ తోట సరోజమ్మ,నాయ కులు వార్డ్ మెంబర్ దామోదర, క్లస్టర్ ఇంచార్జ్ పీజీ మల్లికార్జున, మాజీ ఎంపిటిసి రెడ్డప్ప రెడ్డి, అరటికాయలు రవి, దుగినేపల్లి శ్రీధర్ రెడ్డి, శ్రీరాముల నాయక్, ఉత్తన్న నాయక్, మైనా ర్టీ నాయకులు మా భాష దస్తగిరి, జియా వుల్లా పాల్గొన్నారు.



## జగన్ అసమర్థ పాలనతోనే రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం

**– సచివాలయ ఉద్యోగులతో పింఛన్లు పంపిణి చేయించండి**

**– ఉమ్మడి పార్టీల అభ్యర్థి సునీల్ డిమాండ్**

**మడకశిర మేజర్ న్యూస్ :**
ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అసమర్థ పాలనతోనే రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం తలెత్తిందని నియోజక వర్గ ఉమ్మడి పార్టీల అభ్యర్థి డాక్ట రు సునీల్ కుమార్ ధ్వజం ఎత్తారు. పాలక ప్రభుత్వం తుగ్లక్ పాలనతో ఫించన్ పై ఆధారపడి బతుకు బండి నెట్టుకొస్తున్న బడుగులు నెలవారి ఫించన్ అందక రోడ్డున పడాల్సిన దౌర్భాగ్య పరిస్థితులు నెలకొన్నాయని మండి పడ్డారు. ఫించన్ దారులు పడుతున్న కష్టాల నుండి గట్టెక్కించి సచివాల య ఉద్యోగులతో సకాలంలో అందించాలని కోరుతూ మంగళవారం ఎంపిడిఓ కార్యాలయం ఆవరణంలో ఉమ్మడి పార్టీ శ్రేణులతో కూడి అభ్యర్థి సునీల్ నిరశన చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వాలంటీర్ల వ్యవస్థను తప్పిస్తు సచివాలయ ఉద్యోగస్తుల ద్వారా పెన్షన్లు పంపిణీ చేయాలని ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసిం దని గుర్తుచేసారు. వాలంటీ ర్లను ప్రజాసేవకు వినియోగిం చుకో కుండా వైయస్సార్ కార్యకర్తలుగా ఉపయోగిం చుకోవడం మూలనే ఎలక్షన్ కమిషన్ పక్కన వాలంటీర్లను పెట్టిందని చెప్పారు. ఇప్పటికైనా సకాలంలో వృద్ధులకు మహిళలకు ఇంటి వద్దకే వెళ్లి



పెన్షన్లు చెల్లించే విధంగా చూడాలని కోరుతు ఎంపిడిఓ దాసరి మేరికి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో నాయ కులు, మాజీ ఎంపీపీలు అరుణ ఆదినారాయణ, అశ్వతమప్ప, బజ్జప్ప, జనసేన శివాజీ, మాజీ మున్సిపల్ చెర్మన్ ప్రకాష్, ప్రధాన కార్యదర్శి పుల్లయ్య చౌదరి, రైతు సంఘం అధ్యక్షుడు రాజగోపాల్, మాజీ కన్వీనర్ రామాంజి నేయులు, కళ్ళుమరి ఎంపీటీసీ నగేష్ ,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఒబన్న,పరమేష్ ,నాగరాజు, బాబు, కిష్టప్ప ,హారే సముద్రం హనుమంతు గౌడ్ ,పత్తి కుంట నరేష్ ,ఈశ్వర్ సాగర్ ,డిష్ రమేష్ ,రంగనాథ్ ,నాగరాజు, సిద్దు ,ఈశ్వరప్ప, రామంజప్ప, గరుసిద్దప్ప, శివానంద,నరసయ్య, శ్రీనివాస్ రెడ్డి, శ్రీ రామే గౌడ్, నరస్సే గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## వేసవి తాపానికి గురి కాకుండా ఉపాధి పనులు చేపట్టాలి : ఎంపీడీవో

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** నానాటికి ఎండ వేడిమి పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితిలో ఉపాధి పనులకు హాజరయ్యే కూలీలు వడదెబ్బకు గురికాకుండా పనులు చేపట్టాలని ఎంపీడీవో జీఎన్ఎస్ రెడ్డి సిబ్బం దికి సూచించారు. మంగళవారం మండల పరిధిలోని మంగళ మడక పంచాయతీ పరిధిలో చేపడుతున్న జాతీయ ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి పనులకు హాజరయ్యే ఉపాధి కూలీలు వేసవి తాపానికి గురికాకుండా చల్లటి సమయంలో ఉదయం 10 గంటల లోపు పనులు చేపట్టా లని, అవసరమైన సాయంకాలం వేల పనులు చేయాలన్నా రు. ప్రతికూలికి రోజు వారి కూలీ లభించేలా పనులు చూపించాలన్నారు. కూలీలకు అవసరమైన మందులు తాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. వడదెబ్బ కు గురికాకుండా ఓఆర్ ఎస్ ప్యాకెట్లను అందిం చాలన్నారు. ఉపాధి కూలీలు ఎదుర్కొనే సమస్యల ను తమ దృష్టికి తెచ్చిన పరిష్క రిస్తామ న్నారు. సాంకేతిక కారణాల వలన కొందరికి బిల్లులు సకాలంలో అందలేదని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. అనం తరం మండల కేంద్రంలోని 3



వ సచివాలయ పరిధిలో నిర్వహించిన ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పరిశీలించారు. ప్రతి ఒక్కరూ తమ ఆరో గ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఆరోగ్య పరిరక్షణ పట్ల నిర్లక్ష్యం వహించిన దుష్ప రిణామాలు ఎదుర్కో వాల్సి వస్తుందన్నా రూ. సచివాలయ పరిధిలోగల దీర్ఘకాల వ్యాధిగ్రస్తులు, రోగాల బారిన పడినవారు ఈ కార్యక్రమంలో తగు పరీక్షలు చేయించు కోవాలని సూచించా రు.డాక్టర్ రాజేంద్ర ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి హాజరైన వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు.

## పింఛన్లు ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేయాలని ఎంపీడివోకు వినతి

గాండ్లపెంట, మేజర్ న్యూస్ : ప్రభుత్వం పింఛన్ పొందుతున్న లబ్ధిదా రులకు యధావిధిగా ఇంటి వద్దకు వెళ్లి అధికారులు పంపిణీ చేసేలా



చర్యలు తీసుకోవాలని మంగ ళవారం స్థానిక ఎంపీడీవో కార్యాల యంలో ఎంపీడీవో రామా నాయకు టిడిపి నాయకులు అక్రమ భాషా, దొనికొండ ఆనంద్ భాష, అబ్జల్ బాషా, ఆంజనేయులు నాయక్, చంద్ర తదితరులు వినతి పత్రం అందజేశారు. నేటినుంచి ప్రభుత్వం అందజేస్తామని పేర్కొం దని, కానీ ప్రతి పక్ష పార్టీలు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడంతోనే వాలం టీర్లను విధుల నుండి తొలగించామని అధికా ర పార్టీ నాయకులు ప్రతిపక్ష పార్టీలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని వారు పేర్కొన్నారు. సచివా లయ ఉద్యోగుల ద్వారా ఇళ్ల వద్దకే వెళ్లి పింఛన్లు అందజేసేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశా రు.

## ధర్మవరం ఎమ్మెల్యే అభ్యర్థి సత్యకుమార్‌కు ఘన స్వాగతం పలుకుదాం..

నంబులపూలకుంట , మేజర్ న్యూస్ : తెలుగుదేశం, జనసేన బిజెపి ఉమ్మడి ధర్మ వరం అసెంబ్లీ అభ్యర్థి సత్యకుమార్ ఘన స్వాగతం పలకాలని మండల బిజెపి నాయకులు తెలిపారు. స్థానిక బిజెపి కార్యాలయంలో ఆ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బిజెపి నాయకులు మాట్లాడుతూ మొద టిసారి జిల్లాకు ఈ నెల 4న తారీఖున విచ్చే యుచున్న సందర్భంగా మండల బిజెపి నాయ కులు అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఘన స్వాగతం పలకడం కోసం పై సమావేశం నిర్వహించినట్లు ఆ పార్టీ నాయకులు తెలిపారు. ధర్మ వరంలో బిజెపి అభ్యర్థి గెలిచినట్లయితే యావ త్ భారతదేశం మొత్తం ధర్మవరం వైపు చూసి అభివృద్ధికి తోడ్పడే విధంగా అక్కడి ప్రజ లు సత్య కుమార్ కు ఓటు వేసి గెలిపించా లని కోరుకుంటామని ఆ పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్య క్రమంలోబిజేపి సీనియర్ నాయకులు ఉత్తం రెడ్డి,రాష్ట్ర ఓబీసి మోర్చ ఉపా ధ్యక్షులు వెంకటేష్, రాష్ట్ర ఓబిసి మోర్చ ప్రధాన కార్యదర్శి పిటి ఆంజనేయులు,జిల్లా ప్రధాన కార్యదర్శి బూదిలి సుదర్శన్, జిల్లా కార్యదర్శి అశోక్, మండల ఇంచార్జ్ ఇంతియాజ్,ఓబిసి మోర్చ జిల్లా అధ్య క్షులు హసనాపురం చంటి,రాష్ట్ర మైనారిటీ మోర్చా కార్యవర్గ సభ్యులు షేక్ బాబ్జాన్, కిసాన్ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి సమీ ఉల్లా,మండల అధ్య క్షులు చంద్రమోహన్ రెడ్డి,బిజెపి కిసాన్ మోర్చ కౌలు రైతుల కన్వీనర్ గురివి రెడ్డి, మోహన్ రెడ్డి, రామో హన్, ఓబిసి మోర్చ మండల అధ్యక్షులు వెంకటరమణ, చలప తి, మైనారిటీ మండల అధ్యక్షులు చాంద్ బాషా, తాజుద్దీన్, నాగార్జున నాయు డు,తది తరులు పాల్గొన్నారు.



# అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యలు పరిష్కరిస్తాం

## – కళ్యాణదుర్గం ఉమ్మడి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు హామీ

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యలను పరిష్కరిస్తామని ఉమ్మడి తెలుగుదేశం జనసేన బిజెపి అభ్యర్థి అమీలేనేని సురేంద్రబాబు హామీ ఇచ్చారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన 15 దళిత కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఆయన పార్టీ జెండా కండువాలు కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. దళితుల అభ్యున్నతికి నారా చంద్రబాబు నాయుడు కట్టుబడి ఉన్నారని తెలియజేశారు. దళితుల కోసం ప్రత్యేకంగా సంక్షేమ పథకాలను రూపొందించి వారి అభివృద్ధికి ఎంతో తోడ్పాటు అందించిన ఘనత తెలుగుదేశం పార్టీదని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం దళితులను అన్ని విధాలుగా మోసం చేస్తుందని తెలిపారు. వారి అభ్యున్నతి తెలుగుదేశం తోనే సాధ్యమని ఆయన కొనియాడారు. తెలుగుదేశం పార్టీకి అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. పరిధిలోని కోట వీధిలోని రజకులతో సమావేశమైన



కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు సందర్భంగా అమిలినేని మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత తప్పకుండా పింఛన్లు రాని వారికి ఇప్పించే బాధ్యతతో పాటు రజకుల సమస్యలను సైతం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించేలా చూస్తానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్, ఎస్పీ బదిలీ..



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా కలెక్టర్ ఎం గౌతమి, జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ లను బదిలీ చేస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం మధ్యాహ్నం మధ్యంతర ఉత్తర్వులు అందించారు. రాష్ట్రంలో ముగ్గురు ఐఏఎస్ 6 మంది ఐపీఎస్ లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు అందించగా వారిలో అనంతపురం జిల్లాకు చెందిన జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీలు ఉండడం విశేషం. తదుపరి ఉత్తర్వులలో వారిని ఎన్నికలకు సంబంధించిన ఎలాంటి అంశాలలో కూడా వారిని నియమించ వద్దని ఉత్తర్వులలో పేర్కొన్నారు. దీంతో జిల్లావ్యాప్తం గా ఈ అంశానికి సంబంధించి పెద్ద ఎత్తున చేర్చ కొనసాగుతోంది.



# వైయస్సార్సీపీని ఆదరించండి..

## – జెసిఎస్ జిల్లా కన్వీనర్ వెన్నం శివరామిరెడ్డి



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఆదరించి రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మరోసారి అవకాశం కల్పించండి అని జెసిఎస్ జిల్లా కన్వీనర్ వెన్నం శివరామిరెడ్డి, నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం పిలుపునిచ్చారు. మంగళవారం నగరంలోని 34వ డివిజన్ ఇంటింటికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా అమలు చేయడం లేదని తెలిపారు. సంక్షేమ పథకాలు ఇంటింటికి చేరాలంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మరోసారి అవకాశం కల్పించాలని కోరారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర భవిష్యత్తు ముడిపడి ఉందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేదల పక్షపాతిగా ఎన్నో సంక్షేమ పథకాలను అందించి ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా బలోపేతం చేస్తున్నారని కోరారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గ పరిధిలో పెద్ద ఎత్తున అభివృద్ధి చేసిన ఘనత అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డికి దక్కుతుందని తెలిపారు. ఆయన చేస్తున్న అభివృద్ధి గతంలో ఏ ఎమ్మెల్యే కూడా చేయలేదని తెలియజేశారు. ఎమ్మెల్యేగా అనంత వెంకటరామిరెడ్డికి మరోసారి అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రమణారెడ్డి, శ్రీనివాసులు, ఏ 1 రఫీ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారి హుండీ ఆదాయం లెక్కింపు



కదిరి, మేజర్ న్యూస్ : కదిరి పట్టణంలోని శ్రీమత్ లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు పక్షం రోజులు పాటు అత్యంత వైభవంగా సాగాయి. బ్రహ్మోత్స వాల సందర్భంగా లక్షలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని హుండీలో కానుకలను సమర్పించడం జరి గింది. ఈ కానుకలను ఆలయ ఈవో వెండిదండి శ్రీనివా సరెడ్డి ఆధ్వర్యంలో పర్యవేక్షణ ఆలయ సిబ్బంది కెనరా బ్యాంక్ అధికారులు హుండీ లెక్కింపు చేపట్టారు.

మొదటి రోజు లెక్కింపు కార్యక్రమంలో 45,22,374లు నగదు వచ్చినట్లు తెలిపారు. నేడు కూడా హుండీ ఆదాయం లెక్కించడం జరుగుతుందని అలా పేర్కొన్నారు. కార్యక్ర మంలో కెనరా బ్యాంకు మేనేజర్ మధుసూదన్, అధికారులు పాల్గొన్నారు.

## ఓటర్లు నిర్భయంగా

# ఓటు హక్కును వినియోగించుకోవాలి..

## – జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి

పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలో మంగళవారం సాయంత్రం కేంద్ర సాయుధ బలగాలు పోలీసులు కవాతు హిందూపురం పట్టణంలో కేంద్ర సాయుధ బలగాల తో కవాతు ( ఫ్లాగ్ మార్చ్ )నిర్వహించిన పోలీసులు.సార్వత్రిక ఎన్నికలు, నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఎస్పీ మాధవ్ రెడ్డి ఐపీఎస్., ఆదేశాల మేరకు హిందూపురం పట్టణంలోని హమ్మద్ నగర్, పలు ప్రాంతాలలో సీఐ ఆధ్వర్యంలో పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓటర్లను చైతన్యవంతులు చేస్తూ ఓటర్లందరూ తమ ఓటు హక్కును నిర్భయంగా ఉపయోగించుకోవాలని తెలియజేస్తూ మంగళవారం సాయంత్రం కేంద్ర సాయుధ బలగాలతో కవాతు (ఫ్లాగ్ మార్చ్) ను నిర్వహించారు.ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా, ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతవరణం కల్పించడమే ధ్యేయంగా పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది కేంద్ర బలగాలు పాల్గొన్నారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

# పది ముల్యాంకన కేంద్రాన్ని పరిశీలించిన ఆర్జేడీ..



అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : నగరంలోని కెఎస్ఆర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలోని పదో తరగతి పరీక్షల మూల్యాంకనం కేంద్రాన్ని మంగళవారం విద్యాశాఖ ఆర్జేడీ వై.రాఘవరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలో జరుగుతున్న మూల్యాంకనం తీరును పరిశీలించి ఏసీవోలు, ఏఈలు, సీఈలకు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆర్జేడీ మాట్లాడుతూ... పది మూల్యాంకనం ప్రక్రియ మొత్తం అంతా బాగా జరుగుతుందని, వసతులు ఏర్పాట్లు కూడా బాగా ఉన్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. అంతక ముందు ఆర్జేడీకి డీఈవో బి.వరలక్ష్మి, ఏసి గోవిందనాయక్ కలిసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ క్యాంప్ ఆఫీసర్ శ్రీదేవి, సూపరింటెండెంట్ సరళ కుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీకి అండగా నిలవండి

## – అమిలినేని సురేంద్రబాబు

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని కోట వీధిలో బ్రాహ్మణ సోదరులతో సమావేశమైన కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు. ఈ సందర్భంగా అమిలినేని మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం అత్యవసరని అందుకు ప్రతి బ్రాహ్మణ సోదరులు తెలుగు దేశం పార్టీకి అండగా నిలవాలని కోరారు. మీకు ఏ సమస్యలు ఉన్నా వాటిని చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించేలా చూస్తానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# చేనేత కార్మికులను ఆదుకోవాలి

**- ధర్మవరం చేనేత కులాల ఐక్యవేదిక సంఘం కన్వీనర్ శంకరపు జయశ్రీ**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** చేనేత పరిశ్రమను పరిరక్షిస్తూ చేనేత కార్మికులను విద్యా ప్రాతిపతకాన ఆదుకోవాలని ధర్మవరం చేనేత కులాల ఐక్యవేదిక సంఘం కన్వీనర్ (ఏ ఐ డబ్ల్యూ ఎఫ్) శంకరపు జయశ్రీ తెలిపారు. ఈ సందర్భంగా వారు వారి స్వగృహంలో విలేకరులతో పలు విషయాలను వెల్లడించారు. అనంతరం వారు మాట్లాడుతూ పూర్వ చరిత్ర, కులాలకు అతీతమైన చేనేత పరిశ్రమ నేడు అతలాకుతులమైందని, చేనేత పరిశ్రమలు నమ్ముకున్న చేనేత కార్మికుల జీవన ప్రమాణం ప్రశ్నార్థకంగా మారిందని, ప్రభుత్వాలు మారిన, చేనేత కార్మికుల జీవన ప్రమాణాలు ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేకపోవడం బాధాకరమని తెలిపారు. చేనేత రుణాలను మాఫీ చేస్తూ, ఆత్మహత్యలను దృష్టిలో ఉంచుకొని, ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు రెండు లక్షల వరకు కొత్త రుణాలను ప్రభుత్వం మంజూరు చేయాలని తెలిపారు. చేనేతలకు 90 శాతం సబ్సిడీతో మగ్గం పనిముట్లు, చిప్స్, సిస్టం జాకార్డ్లు, జాకార్డ్ లిఫ్టింగ్ మిషన్లు ఇవ్వాలని తెలిపారు. చేనేతలకు ప్రత్యేకంగా హెల్త్ స్కీములను అమలుపరచాలని, జీఎస్టీని పూర్తిగా రద్దు చేయాలని, చేనేత మహిళలకు ప్రసూతి సమయంలో ఆరు నెలలపాటు నెలకు రూ.3,000 ఉపాధి మృతిని కల్పించాలని, చేనేత 11 రకాల రిజర్వేషన్ చట్టాన్ని విధిగా అమలు చేయాలని, ఉల్లంఘించిన వారిపై 1985 ప్రకారం క్రిమినల్ చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఆత్మహత్య చేసుకున్న చేనేత కుటుంబాలకు 10 లక్షలు ఎక్స్గ్రేషియాను వెంటనే ప్రకటించాలని తెలిపారు. చేనేత కార్మికులకు మూడు సెంట్ల స్థలం ఇచ్చి హౌస్ కం వర్క్ షెడ్ ప్రభుత్వమే ఉచితంగా నిర్మించాలని, విద్యా సంస్థలతో సహా అన్ని ప్రభుత్వ సంస్థలలో చేనేత వస్త్రాలనే వినియోగించాలని చేనేత కులాల వారికి కార్పొరేషన్ కి రాష్ట్ర బడ్జెట్లో 4000 కోట్లు కేటాయించాలని, చేనేత పట్టు రూలు రాయితీ నేరుగా చేనేత కార్మికులకు అందేలా చర్యలు చేపట్టాలని, చేనేత కార్మికులకు 45 సంవత్సరాలకే పెన్షన్ మంజూరు చేయాలని, ఎయిర్పోర్ట్ ఆఫీసును ధర్మవరంలోనే ఏర్పాటు చేయాలని, ధర్మవరంలో టెక్స్టైల్స్ పార్కును ఏర్పాటు చేయాలని, బోగస్ సొసైటీలను ప్రభుత్వమే రద్దు చేయాలని, చేనేతలకు రాష్ట్ర ప్రభుత్వం వార్షిక బడ్జెట్ 5000 కోట్లు కేంద్ర ప్రభుత్వం 25 వేల కోట్లు కేటాయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మాజీ మున్సిపల్ చైర్మన్ గడ్డం పార్థసారథి, సభ్యులు శేషాద్రి, గంగాధర్, ప్రవీణ్, కృష్ణమూరివ్త, రమేష్, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రయోజనాల కోసమే కూటమి ఏర్పాటు

**-ఆంధ్రప్రదేశ్‌కు రావలసిన నిధులు జరగాల్సిన అభివృద్ధి కోసమే రాష్ట్రంలో మూడు పార్టీల జతకట్టాయి**

**-జగన్మోహన్ రెడ్డి అరాచక పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడేందుకే కూటమిగా ప్రజల్లోకి వస్తున్నాం**

**-పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో దళితులకు సరైన స్వేచ్ఛ లేదని, ప్రభుత్వ అక్రమాలపై ప్రశ్నిస్తే దాడులు, కేసులు పెడుతున్నారని పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండళవారం సమావేశంలో సవితమ్మ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలలో దళితులపై కేసులు పెట్టారని, ఎంతో మంది దళితుల హత్యకు గురయ్యారు, కానీ ముఖ్యమంత్రి పదవిలో ఉండి జగన్ రెడ్డి ఏ ఒక్క ఘటనపై కూడా స్పందించలేదన్నారు. వైసీపీ ఎమ్మెల్సీ దళితుడిని చంపి అతని మృతదేహం డోర్ డెలివరీ చేసినప్పుడు కూడా ఈ సిగ్గులేని ముఖ్యమంత్రి దానిపై కూడా స్పందించలేదు. జగన్ రెడ్డి యువత జీవితాలతో ఆడుకుంటున్నారు వారి భవిష్యత్తును నాశనం చేస్తున్న వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని టిడిపి కూటమికి ప్రజలు ఓట్లు వేయాలని కోరుతున్నాము. ఏపీ యువతకు అవసరమైన నమ్మకాన్ని వారి భవిష్యత్తుకు కావాల్సిన భరోసాను జగన్ రెడ్డి ఈ జన్మకి ఇవ్వలేడు. రాష్ట్రాన్ని జగన్ అప్పులపాలు చేశారు. ప్రతి నెల ఒకటో తేదీన నాటికి ఎవరికీ జీతాలు అందడం లేదు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ఉద్యోగులస్తులకి సకాలంలో వేతనం అందుతాయి. పెన్షనర్లకు ప్రతి నెల ఒకటవ తేదీన పెన్షన్ అందుతుంది. ఆర్థికంగా దివాళ తీసిన రాష్ట్రాన్ని జవసత్వాలు అందించాలని లక్ష్యంతో మూడు పార్టీల జతకట్టాయి. జగన్ అధికారం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు ఏడుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారు. మా కూటమి అధికారంలోకి రాగానే కరెంటు చార్జీలు పెంచమని హామీ ఇస్తున్నామన్నారు. అధికారంలోకి వచ్చిన ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం, ఉద్యోగం వచ్చే వరకు ప్రతినెల నిరుద్యోగ భృతి కింద రూ.3000లు తెలుగుదేశం పార్టీ ఇస్తుంది. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తల్లికి వందనం పథకం కింద విద్యార్థులకు ఏటా 15000 రూపాయలు ఇస్తాం. అన్నదాత పథకం ద్వారా రైతులకు ఏటా రూ.20,000 అందజేస్తాం. దీపం పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తాం. 18 నుంచి 59 సంవత్సరాలు వయసుగల మహిళల ఆడబిడ్డ నిధి ద్వారా నెలకు 1500 రూపాయలు ఇస్తాం. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని అమలు చేస్తాం మహిళలకు నైపుణ్యాలు ఆర్థిక అవకాశాలు పెంపొందించేందుకు కలలకు రెక్కలు పథకం కింద వడ్డీ లేని రుణాలను తెలుగుదేశం పార్టీ అందజేస్తాదని, జగన్మోహన్ రెడ్డి పై చేస్తున్న ఈ పోరాటంలో కలిసి వచ్చే ప్రజల గొంతకమే ప్రజాగలమని అందరూ కలిసి ఆంధ్రప్రదేశ్ బాగు కోసం సానుకూల మార్పులు తీసుకొద్దామని సవితమ్మ తెలియజేశారు.

**పంచాయితీ సిబ్బందితో, సచివాలయ సిబ్బందితో పెన్షన్లు ఇంటింటికి పంపిణీ చేయించాలి :** పెన్షన్లను సచివాలయాలకు వెళ్లి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ కె.ఎస్ జవహర్ ఇచ్చిన ఆదేశాలను ఖండిస్తూ, పెన్షన్లను పంచాయతీ సిబ్బందితో మరియు సచివాలయ సిబ్బందితో ఇంటింటికి వెళ్లి ఇవ్వాలని సవితమ్మ అన్నారు. కేవలం జగన్మోహన్ రెడ్డి రాజకీయ లబ్ధి కోసమే రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి నిరంకుశ నిర్ణయాలు తీసుకుంటుంది. కేవలం తెలుగుదేశం పార్టీ, చంద్రబాబు నాయుడుపై బురద చల్లే కార్యక్రమంలో భాగంగానే ఈ విధంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో సుమారు 50 వేలమంది పంచాయతీ సిబ్బంది, 1,60,000 వేలమంది సచివాలయ సిబ్బంది ఉన్నారు. వారితో ఇంటింటికి పెన్షన్లు పంపిణీ చేయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. వెంటనే ప్రభుత్వం స్పందించి సచివాలయ మరియు గ్రామ సెక్రటరీల ద్వారా పెన్షన్లు పంపిణీ చేసే ఏర్పాటు చేయాలని సవితమ్మ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణదుర్గం వైఎస్ఆర్సిపి పార్టీకి ఊపు అందుకున్న వలసలు



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం వైఎస్ఆర్సిపి పార్టీలోకి సుమారుగా 30 కుటుంబాలు, తలారి రంగయ్య ఆదేశాల మేరకు వైఎస్ఆర్సిపి డైనమిక్ లీడర్ ఉమామహేశ్వర్ నాయుడు మరియు వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయ తిప్పేస్వామి ఆధ్వర్యంలో వైయస్సార్సీపీ పార్టీలో చేరడం జరిగింది. కంబదూర్ మండలం మందా కుర్లపల్లి అండేపల్లి, సెట్టూరు మండలం అయ్యగార్లపల్లి, కళ్యాణదుర్గం మున్సిపాలిటీ దొడగట్ట, వివిధ గ్రామాల నుంచి జగనన్న చేసినటువంటి నవరత్నాల పథకాలు ఆకర్షితులై పార్టీలో చేరినట్టు వారు వివరించడం జరిగినది. వీరందరినీ కళ్యాణదుర్గం వైఎస్ఆర్సిపి పార్టీ సాదరంగా ఆహ్వానించడం జరిగింది.

## ధర్మవరం నియోజకవర్గ

# బిఎస్పీ ఇన్చార్జిగా సాకే వినయ్ కుమార్



**ధర్మవరం మేజర్ న్యూస్.** ధర్మవరం నియోజవర్గం బహుజన సమాజ్ పార్టీ ఇన్చార్జిగా సాకే వినయ్ కుమార్ ను ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. బిఎస్పీ స్టేట్ ప్రెసిడెంట్ పరంజ్యోతి ఆదేశాల మేరకు ధర్మవరం బి ఎస్పీ నియోజకవర్గ వినయ్ కుమార్ ను నియమించి నట్లు సత్యసాయి జిల్లా అధ్యక్షులు %వా%.సుబ్బరాయుడు గారు మరియు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కులకుంట్ల నాగరాజు పేర్కొన్నారు. రాబోలు పెట్టుకొని రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న నియామకాలు చేపట్టినట్లు జిల్లా అధ్యక్షులు పేర్కొన్నారు. 2024 ఎన్నికలకు సంసిద్ధంగా ఉంటూ పార్టీ కోసం కృషి చేయాలని చూచించచారు.. ఈ సందర్భంగా ధర్మవరం బి ఎస్పి ఇన్చార్జ్ సాకే వినయ్ కుమార్ మాట్లాడుతూ ధర్మవరంలో ఉన్నటువంటి బీఎస్పీ పార్టీ పెద్దలను కలుపుకుంటూ ధర్మవరం మంచి మెజారిటీ వచ్చేలా గెలుపు కృషి చేస్తా అని తెలియజేశారు ఇందుకు సహకరించిన జాతీయ అధ్యక్షులు మెహంజి మాయావతి కి, రాష్ట్ర అధ్యక్షులు పరంజ్యోతి కి సత్య సాయి జిల్లా అధ్యక్షులు మరియు పార్లమెంట్ ఇంచార్జి %డ%ఎంపి అభ్యర్థి కి అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ లోనే కాకుండా జనరల్ కూడా పోటీ చేసి గెలవాలని గెలుపుకు అందరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం బత్తలపల్లి మండలాలు చెందిన పలువురు బిఎస్పి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సూపర్ సిక్స్ పథకాలపై విస్తృత ప్రచారం



**రామగిరి మేజర్ న్యూస్ :** మాజీమంత్రి పరిటాల సునీతమ్మ ఆదేశాలు మేరకు సోమవారం రామగిరి మండలం " కుంటిమద్ది పంచాయితీ కుంటిమద్ది గ్రామంలో భవిష్యత్తుక్కు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో"బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ" మరియు "సూపర్ సిక్స్" పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించారు.అలాగే. భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరిస్తూ కార్యక్రమాన్ని కొనసాగించారు. మండల టిడిపి నాయకులు మాట్లాడుతూ సచివాలయాలు అలాగే కొనసాగిస్తాము, ఇప్పుడు వస్తున్న పథకాలు కూడా కొనసాగిస్తూ అదనంగా సూపర్ సిక్స్ పథకాలు కొనసాగిస్తాము అని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు రంగయ్య, మాజీ జెడ్పిటిసి రామ్మూర్తి నాయుడు, మండల కన్వీనర్ సుధాకర, మండల ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్, మాజీ ఎంపీపీ పరంధామ యాదవ్, మండల తెలుగు యువత అధ్యక్షులు లింగా శ్రీధర్ నాయుడు, క్లస్టర్లు శివకుమార్, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆనంద్ యూనిట్ ఇంచార్జ్ అక్కులప్ప, బూత్ కన్వీనర్లు రఘురాములు నాగేంద్ర కిష్టప్ప విజయ్ కుమార్ జై చంద్ర నాయుడు కమతం రమేష్ తిరుపాల్ ఎస్సీ లింగమయ్య, మహేష్ బాబు, మరియు మండల నాయకులు కుంటిమద్ది పంచాయతీ తెలుగుదేశం కుటుంబ సభ్యులు స్థానిక ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# పెన్షన్లను ఇంటి వద్దే పంపిణీ చేయాలి



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు ఇచ్చే పెన్షన్లను ఇంటి వద్దే ఇవ్వాలని డిమాండ్ చేస్తు తెలుగుదేశం నాయకులు ఎంపిడిఓకు వినతిపత్రాన్ని సమర్పించారు. ఇటీవల ఎన్నికల కమీషన్ ఎన్నికల ప్రచారంలో వాలంటీర్లు పాల్గొనరాదని ఆదేశాలు ఇవ్వడం, ఎన్నికల కోడ్ అమలులో వున్నందున నగదు పంపిణీని వాలంటీర్ల ద్వారా పంపిణీ చేయడాన్ని ఎన్నికల కమీషన్ అభ్యర్తరం తెలుపుతూ ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ నేపథ్యంలో వారి వద్ద ఉన్న సిమ్ కార్డులను, సెఫోన్లను తక్షణమే స్వాధీనం చేసుకోవడంతో పాటు సచివాలయ సిబ్బంది ద్వారా పెన్షన్లను ఇంటి వద్దే పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వారు ఆయనను కోరారు. సచివాలయ వ్యవస్థకు తెలుగుదేశం పార్టీ అధినేత గాని, పార్టీ విధానాలు గాని వ్యతిరేకం కాదు అని, అక్రమంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం మాత్రమే వ్యతిరేకిస్తున్నామని మండల కన్వీనర్ సోమశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగల్ విండో అధ్యక్షుడు ఉత్తమ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నరేశ్, బాలకృష్ణ నాయుడు, వెంకటేశ్, నరసింహులు, బొబ్బిలిరామ్మోహన్, కిశోర్‌రాయల్, అశోక్, లక్ష్మినారాయణ, జనసేన నాయకుడు వెంకటేశ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# నిధులు లేకపోవడంతో టిడిపిపై నిందలా?

**-వాలంటీర్లను దూరం పెట్టమంది ఈసీ... దానిని టిడిపి పై నెట్టే ప్రయత్నం**
**- మండల టిడిపి నాయకుల**




**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక టిడిపి కార్యాలయంలో టిడిపి నాయకులు మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కన్వీనర్ ప్రసాద్, జిల్లా నాయకులు మల్లికార్జున, పెద్ద తిప్పయ్య, సర్పంచ్ రామ్మోహన్ మాట్లాడుతూ నిధులు లేకపోవడంతో పెన్షన్లు ఇవ్వలేక టిడిపి పార్టీ మీద నిందలు వేయడం ఎంతవరకు సమంజసం అని వాలంటీర్లు దూరం పెట్టింది ఈసీ అని దానిని టిడిపి పార్టీపై నెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఏప్రిల్ 1 తేదీన పెన్షన్ల పంపిణీ చేసేందుకు ప్రభుత్వం వద్ద నిధులు లేక టిడిపి పై దుష్ప్రచారం చేస్తున్నారని, ఉన్న డబ్బులను కాంట్రాక్టర్లకి ఇవ్వడం జరిగిందని, పింఛన్లు పంపిణీకి గ్రామ సచివాలయం ఉద్యోగస్తులచే పెన్షన్లు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకున్నారన్నారు కానీ దీనికి బాధ్యులు ఎన్నికల కమిషన్, తెలుగుదేశం పార్టీ కాదన్నారు ఎం ఎల్ ఓ గ్రూప్ క్రియేట్ చేసి గ్రూపులో టిడిపి ప్రభుత్వమే ఇలా చేసిందని చెప్పండిమెసేజ్ చేస్తున్నారని ఇలాంటి వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో ప్రజలు నుంచి విశేష స్పందన వస్తుందని టిడిపి ప్రభుత్వంలోనే ఎంత భూములున్న పింఛన్లు, అన్ని సంక్షేమ పథకాలు ఇచ్చే వారిని కానీఈ ప్రభుత్వంలో 10 ఎకరాల పై ఉంటే పెన్షన్లు సంక్షేమ పథకాలు రావడంలేదని ప్రజలు మాతో చెబుతున్నారన్నారు జూన్ నెలలో టిడిపి ప్రభుత్వం కచ్చితంగా వస్తుందని వచ్చిన తర్వాత 4000 రూపాయలు పెన్షన్లు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నారా త్రివేది, వెంకటరెడ్డి, శివ, నాగరాజు, ఈశ్వర్, నాగభూషణ, చెన్నకేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బహుజనులకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం..దుర్మార్గపు చర్య

**-సమ న్యాయం చేయకపోతే మూల్యం చెల్లించక తప్పదు**
**-ఓట్లు మావే, సీట్లు మాకే కావాలనే నినాదంతో ముందుకు సాగుతాం**
**-ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల సీట్ల కేటాయింపులో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు అధికార, ప్రతిపక్ష పార్టీలు తీరని అన్యాయం చేశాయని, సీట్ల కేటాయింపులో బహుజనులకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం దుర్మార్గపు చర్యగా ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి మండిపడ్డారు. మంగళవారం ఉరవకొండ నియోజకవర్గం ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు జరుగుతున్న రాజకీయ అణచివేత, వివక్షను నిరసిస్తూ సాకే హరి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార, ప్రతిపక్ష పార్టీలు తమ సామాజిక వర్గాలకే ప్రాధాన్యత కల్పించాయని, అధిక శాతం జనాభా ఉన్న బహుజనులను విస్మరించే విధంగా ఎంపిక ప్రక్రియ జరిగిందని విమర్శించారు. రాయలసీమలో మరీ దారుణంగా కుల గణన ను దిగ్గరించి జాబితా విడుదల చేయడంపై సాకే హరి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఏళ్లుగా పార్టీల్లో కార్యకర్త స్థాయి నుంచి పని చేస్తున్న వారిని విస్మరించి ఇతరులకు సీట్లు ఎలా కేటాయిస్తారని ప్రశ్నించారు. బాబా సాహెబ్ అంబేద్కర్ కుల నిర్మూలన జరగాలంటే కులాంతర వివాహాలే సరైన మార్గమని చెబితే దీనికి భిన్నంగా బీసీ, ఎస్సీ వర్గాల వారిని కులాంతర వివాహాలు చేసుకుని టికెట్లు వారికి కేటాయించి ఉన్నత వర్గాల వారు పెత్తనం చలాయించడం ఇంతవరకు న్యాయమని అన్నారు. జిల్లాలో అధికార పార్టీ ఏకంగా తమ సామాజిక వర్గానికి 10శాసనసభ్యుల స్థానాలను కేటాయించగా, మేమేమి తక్కువ కాదన్నట్టు తెదేపా సైతం అదే బాటలో అదే సామాజిక వర్గానికి 9 సీట్లు పంచి పెట్టిందని, రిజర్వేషన్లు భాగంగా ఎస్సీలకు రెండు స్థానాలను మాత్రం వదిలేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక అధిక శాతం జనాభా కలిగిన బీసీ, ఎస్టీ, మైనార్టీలను రాజకీయంగా ఎదగకుండా సమాధి చేశారని అన్నారు. అంతేకాకుండా స్థానికేతర్లకు టికెట్లు ఇవ్వడం అంటే స్థానిక బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను రాజకీయాలకు దూరం చేయాలన్న దురుద్దేశంతో కుట్రలకు తెర తీశారని, బహుజనులకు జరుగుతున్న రాజకీయ వివక్షపై ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి, ప్రతిపక్ష నేత చంద్రబాబుకు తెలియజేసినా వారు స్పందించకపోవడం బాధాకరమన్నారు. అధిక శాతం ఓట్లు మావే, ఇకనుంచి సీట్లు మాకే కావాలనే నినాదంతో బహుజనులను చైతన్యం పరుస్తూ వారిని ప్రోత్సహిస్తామని తెలిపారు. సమావేశంలో ఎర్రి స్వామి, దొన తిమ్మప్ప, సూర్యనారాయణ, మీనుగ రమేష్, ఎల్లప్ప, మారెన్న, షేక్షానిపల్లి రమేష్, రామకృష్ణ, గోపాల్, తప్పెట ఓబులేసు, రమేష్, నాగరాజు, ప్రతాప్, వేదాంత్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ గెలుపునకు కలసి పనిచేయండి

**-రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలి - టిడిపి సీనియర్ నాయకులు రాజగోపాల్**

**శెట్టూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చెర్లోపల్లి గ్రామంలో మంగళవారం టిడిపి సీనియర్ నాయకులు రాజగోపాల్ టిడిపి, బిజెపి, జనసేన పార్టీ కార్యకర్తలతో హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు రైతు యువత వెనుకబడిన తరగతుల సాధికారత బలోపేతంతో పాటు ఇతర సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలతో పేదలను ధనికులుగా తీర్చిదిద్దటానికి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన తొలి అజెండా బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ ( సూపర్ సిక్స్ ) మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరించడం జరిగింది. రానున్న ఎన్నికల్లో ఓటు హక్కును ప్రతి ఒక్కరు సరిగ్గా వాడుకోకపోతే మరో ఐదేళ్లు నష్టపోతామని అన్నారు పేదలు అభివృద్ధి చెందాలన్న సంక్షేమ ఫలాలు అందరికీ అందాలన్నా రాష్ట్ర అభివృద్ధి చెందాలన్నా ఒక్క నారా చంద్రబాబునాయుడు తోనే సాధ్యమన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 18 ఏళ్ల నుంచి 59 ఏళ్ల వయసుగల మహిళలకు నెలకు రూపాయలు 1500 ఆర్థిక సహాయం అన్నదాత పథకం నిరుద్యోగ యువతకు యువగలం పథకం రూ మూడు వేల ఆర్థిక సహాయం ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. అందుకోసం టిడిపి బిజెపి జనసేన కూటమి అభ్యర్థి అయిన సురేంద్రబాబును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి, బిజెపి, జనసేన సీనియర్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# 14న యాదవుల ఆత్మీయ సమావేశం

**- వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేద్దాం**
**-నియోజకవర్గం యాదవ కుల పెద్దలు నాయకులు**
**-అఖిల భారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు కుబేర్ యాదవ్**



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో ఉన్న యాదవ సంఘం సోదర సోదరీమణులు బంధువులు అందరూ ఐక్యమత్యంగా కలిసి కట్టుగా నియోజ కవర్గంలో జరగబోయే యాదవుల ఆత్మీ య సమావేశమును దిగ్విజ యంగా నిర్వహిద్దామని అఖిల భారత యాదవ సంగం జిల్లా అధ్యక్షులు కుబేర్ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14 వ తారీఖున నిర్వహించబోయే యాదవుల ఆత్మీయ సమావేశమును నియోజకవర్గంలోని ప్రజా వేదిక కార్యాలయం నందు నిర్వహిస్తామని నియోజకవర్గంలోని యాదవ కుల పెద్దలు పలు మండలాల యాదవ నాయకులతో కలిసి పలు విషయాలు ఆత్మీయ సదస్సు గురించి మాట్లాడి నిర్ణయం తీసుకోవడం జరిగింది యాదవుల ఆత్మీయ సమావేశం గురించి చర్చించడం జరిగింది. ప్రజా వేదిక నందు జరగబోయే యాదవుల ఆత్మీయ సమావేశమునకు యాదవ సోదర సోదరీమణులందరూ విచ్చేసి ఐక్యమత్యం చాటుతూ ఆత్మీయ సమావేశం ను విజయవంతం చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం కుల పెద్దలు ఎక్స్ ఎంపీపీ చితప్ప, జిల్లా టిడిపి బీసీ సెల్ మాజి అధ్యక్షుడు నగేష్ యాదవ్ ఎక్స్ సర్పంచ్ వీరభద్రప్ప, కళ్యాణదుర్గం ఎక్స్ సర్పంచ్ వసుంధర, సిబాయ్ రామ్మోహన్ యాదవ్, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు తిమ్మప్ప యాదవ్, శ్రీనివాస యాదవ్, రవి కుమార్ యాదవ్, మంజునాథ్ యాదవ్, ఈరన్న యాదవ్, బాల సోము చిక్కన్న, మల్లేపల్లి మాజీ సర్పంచ్ శశికుమార్, మచ్చప్ప, ముప్పలకుంట చిట్టప్ప, ఎక్స్ ఎంపీటీసీ నాగరాజు, ఎక్స్ ఎంపీటీసీ ఎర్రగొండపురం మల్లికార్జున, నియోజకవర్గంలోని యాదవ కుల పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే నా ధ్యేయం

**- సమాజ్ పార్టీ అభ్యర్థి చిందనూరు నాగరాజు**
**నన్ను ఆశీర్వదించండి మీ కోసం నేనున్నాను**
**- చిందనూరు నాగరాజ్**



**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** ప్రతిక్షణం ప్రజల కోసం పాటుపడే నాయకులను ఎన్నుకోవాలని రాయదుర్గం బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి చిందనూరు నాగరాజు అన్నారు. పట్టణంలోని 22 వార్డులో అంబేద్కర్ నగర్ నుండి మారమ్మ గుడి ఏరియా లో పురవీధులు తిరుగుతూ ప్రజా సమస్యల అడిగి తెలుసుకుంటూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి బిఎస్పి ఎమ్మెల్యే అభ్యర్థి చిందనూరు నాగరాజు మాట్లాడుతూ నాపై నమ్మకంతో మహిళలు ప్రజలు నన్ను గెలిపించడానికి నా ప్రచారంలో స్వచ్ఛందంగా పాల్గొనడమే కాక, ప్రతి ఇంటికి నన్ను పరిచయం చేస్తూ బీఎస్పీ అభ్యర్థి అయిన నన్ను గెలిపించడానికి ఆరాటపడుతున్న రాయదుర్గం ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో నిబంధన కలిగిన, సమాజ్ ఆంధ్రా పార్టీ అభ్యర్థి గెలిపించాలని, నన్ను ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో నన్ను గెలిపించాలని, ప్రజల కోసం నేను ఉన్నానని ఆయన ప్రజలకు భరోసా కలిగించారు.

# బిసివై పార్టీలోకి 60 కుటుంబాలు చేరిక



తాడిపత్రి మేజర్ న్యూస్ : తాడిపత్రి నియోజకవర్గం పరిధిలోని యాడికి మండలం వీరన్నపల్లి గ్రామంలో బిసి వై పార్టీ లోకి మంగళవారంటిడిపి,వైసిపిని విడి 60 కుటుంబాలు చేరాయి. ఇందులో భాగంగా తాడిపత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ డాక రాజు బీసీవై పార్టీ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ ఆదేశాల మేరకు గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా డాక రాజు బీసీవై పార్టీ కండువా కప్పుతో కార్యకర్తలను పార్టీ లోకి ఆహ్వానించారు. పార్టీలకు చేరిన అనంతరం వారు మాట్లాడుతూబీసీవై పార్టీ గెలుపు కోసం తమ సాయి శక్తుల మేరకు కృషి చేస్తామని అధ్యక్షులు రామచంద్ర యాదవ్ ను అధిక మెజారిటీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో, బీసీవై పార్టీ నాయకులు, కంబగిరి రాముడు, సాయి, బాలయ్య, గంగాధర్, చిన్న పుల్లయ్య , కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడే బెలుగుప్ప బీసీ కాలనీలో
# ఇంటింటా విశ్వ అన్న కార్యక్రమం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండల కేంద్రంలో శ్రీ ఎర్రి తాత దేవాలయం దగ్గర ఉన్న బీసీ కాలనీలో బుధవారం మధ్యాహ్నాం 3 గంటలకు ఇంటింటికి విశ్వ అన్న కార్యక్రమం నిర్వహించబడనని ఎంపీపీ పెద్దన్న, కన్వీనర్ మచ్చన్న, జే సి ఎస్ కన్వీనర్ శ్రీనివాసులు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ బీసీ కాలనీలో ఇంటింటా విశ్వ అన్న ప్రచార కార్యక్రమం జరుగుతుం దని కావున ఈ కార్యక్రమానికి జెడ్పిటిసి మమత త్రిలోక్ రెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రామాంజనేయులు, సర్పంచ్ సాలిబాయి, సింగల్ విండో అధ్యక్షులు శివలింగప్ప, శ్రీనివాస్, బెలుగుప్ప ఎంపీటీసీలు శకుంతలాబాయి, ఈశ్వర్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ సీనియర్ నాయకులు నాగిరెడ్డి, మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డి, వైస్ సర్పంచ్ పాతన్న మరియు మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, అనుబంధ సంఘాల అధ్యక్షులు మరియు సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు అందరూ హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నామన్నారు.

## బండారు శ్రావణి శ్రీకి
# అపూర్వ ఆదరణ

**శింగనమల మేజర్ న్యూస్ :** శింగనమల మండలం పెద్దమట్ల గొంది చిన్న మాట్లగొంది ,నాయనవారిపల్లి ,ఆనందరావుపేట గ్రామంలో మంగళవారం ఉదయం నుండి కూటమి అభ్యర్థి బండారు శ్రావణ శ్రీ, ద్వి సభ్య కమిటీ సభ్యులు ఆలం నరసనయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి ప్రచార కార్యక్రమానికి అపూర్వ ఆదరణ లభించింది. పనులకు వెళుతున్న వారు సైతం కార్యక్రమంలో పాల్గొనడం శ్రేణుల్లో ఉత్సాహన్ని నింపింది. గ్రామానికి వచ్చిన బండారు శ్రావణి శ్రీ కు మహిళలు అడుగడుగునా హరతులు పడుతూ ఘనస్వాగతం పలికి ఆశీర్వదించారు. గ్రామంలో పర్యటించిన బండారు శ్రావణి శ్రీ ఇంటింటికి వివిధ వర్గాల వారితో మాట్లాడారు. కూటమి ఏర్పాటు ఆవశ్యకతను వివరిస్తూ, అధికారంలోకి వచ్చిన తరువాత అమలు చేయబోయే సంక్షేమ పథకాలతో రూపొందించిన క్యాలెండర్లను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్టాన్ని మధ్యంధ్రప్రదేశ్ గా మార్చారన్నారు. కేంద్రం మెడలు వంచుతామన్న హామీలు మరచి రాష్ట్ర భవిష్యత్తును నాశనం చేశారని. జగన్ నియంత్రత్వ పాలనలో ఏ వర్గానికి న్యాయం చేకూరలేదన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి కూటమి విజయం అవసరమని పేర్కొన్నారు. మళ్ళీ చంద్రబాబు ముఖ్యమంత్రి కావడవల్లనే అప్పుల ఊబిలో ఉన్న రాష్ట్టన్ని గాడిన పడుతుందని చెప్పారు నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడం వలన మహిళలకు తల్లికి వందనం పేరుతో చదువుకున్న ప్రతి విద్యార్థికి 15000 రూపాయలు 18 ఏళ్ల నిండిన ప్రతి స్త్రీకి 1500 నెలకు దీపం పేరుతో ప్రతి ఇంటికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రైతులకు ప్రతి ఏటా 20,000 ఆర్థిక సహాయం పేదలకు సంపన్నులు చేసే రెట్టింపు ఆదాయం యువగలం పేరుతో 20 లక్షల ఉద్యోగ



అవకాశాలు 3000 నిరుద్యోగ భృతి బీసీలకు రక్షణ చట్టం అవ్వ తాతలకు 4000 పెన్షన్ అనేక సంక్షేమ కార్యక్రమాలు కల్పిస్తాడని తనపై అపూర్వ ఆదరణ చూపిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్ధిగా తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి ,లాయర్ ఈశ్వర్ రెడ్డి, గోరంట్ల మారుతి నాయుడు, మండల పార్టీ కన్వీనర్ గుత్తా ఆదినారాయణ, అబ్దుల్ జిలాన్ సాబ్ ,మాజీ జెడ్పిటిసి శాలిని, మాజీ ఎంపీపీ అమృత, మాజీ మండల పార్టీ కన్వీనర్ చితంబరిదొర ,గుర్రం లక్ష్మీనారాయణ నాగలాపురం నాగేంద్ర, మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ మాసుల చంద్రమోహన్ , మాజీ వైస్ ఎంపీపీ వెంకటేశు ,వెంకటనారాయణ, పెద్ద నాగ ముని సర్పంచులు గాండ్ల రమేష్ ,కొయ్యగూర పెద్దన్న ,మట్లగొంది నాగేంద్ర ,అనిల్, సురేంద్ర యాదవ్ రమేష్ ,ఎంపీటీసీ రఘునాథ్ రెడ్డి తరిమెల పెద్దిరెడ్డి ,మాజీ ఎంపీటీసీలు చంద్రా యుడు, వెంకట్రాముడు, గుత్తా విక్రం నాయుడు బాయినేని ప్రసాదు, బాయినేని నరసింహులు, ఓబులేసు, దాది కృష్ణారెడ్డి ఓబుళపతి ఇంద్రావతి మాజీ సర్పంచులు తిరుపాలు ,రహంతుల్లా దేగల శ్రీనివాసులు, బండి వెంకటనా రాయణ గార్లదిన్నె సత్తి, జడేజా, నాగేశ్వర్ రెడ్డి బాల్ రెడ్డి దైవయత్నం శ్రీనివాస్ నాయక్ డిష్ నాగరాజ్ మదిరేపల్లి రమణ వడ్డే నాగభూషణం చెన్నయ్య ప్రతాప్ తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





గ్రాడ్యుయేషన్ డే లో పాల్గొన్న విద్యార్థులు ఉపాధ్యాయులు

## సాయి విజ్ఞాన్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు..

అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : అనంతపురం మూడవ రోడ్డు సాయి విజ్ఞాన పాఠశాలలో మంగళవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్లు శ్రీనివాసులు, కరుణాకర్ బాబు, ప్రిన్సిపల్ లావణ్య రామ్ ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. విద్యతోపాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు విద్యార్థులను సోషల్ మీడియాకు దూరంగా ఉంచాలని కోరారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ చేసి తేనేటి విందుతో కార్యక్రమాన్ని ముగించారు.

## చిక్క హనుమంతప్ప మృతి పార్టీకి తీరని లోటు

### – ఉమ్మడి పార్టీల అభ్యర్థి సునీల్ కుమార్..



**మడకశిర మేజర్ న్యూస్ :** పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ నే అంటి పెట్టుకొని అభ్యున్న తికి అహర్నిశలు పాటు పడుతు వచ్చిన చిక్క హను మంతప్ప మృతి చెందడం పార్టీకి తీరని లోటని ఉమ్మడి పార్టీల అభ్యర్థి డాక్టరు సునీల్ కుమార్ పేర్కొన్నారు. మడక శిర మండలం హరేసముద్రం పంచాయతీ కొండపల్లి గ్రామం కు చెందిన టిడిపి సీనియర్ నాయకుడు చిక్క హనుమంతప్ప క్యాన్సర్ వ్యాధి సోకి బెంగళూరు లోని కిద్వాయి ఆసుపత్రిలో చికి త్స పొందుతు మృతిచెందా రు. విషయం తెలుసుకున్న ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్ మృతుడు స్వగ్రామం కొండంపల్లికి చేరుకుని మృతదేహం పై పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈయన వెంట మాజీ ఎంపీపీ అశ్వర్ధామప్ప, మాజీ ఎంపీటీ సీ క్రిష్టప్ప, నరస్సే గౌడ్ పాల్గొన్నారు.

## ఎలక్షన్ డ్యూటీ ఆర్డర్‌లను వ్యక్తిగతంగా అందించాలి

### – ఏపీఎస్ఈఏ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఎన్నికల విధులు కేటాయింపబడిన ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ఎలక్షన్ ఆర్డర్ కాపీ లను వ్యక్తిగతం గా చేర్చడానికి ఎన్నికల నిర్వహణ అధికారులు చొరవ చూపాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్ కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఎక్కువ మంది టీచర్లు 10 వ తరగతి మూల్యాంకనం లో ఉన్నారని, మిగతా ఉపాధ్యాయులు పాఠశాలల్లో ఉన్నారని వీరందరికీ వ్యక్తి గతంగా నేరుగా ఎలక్షన్ డ్యూటీ ఆర్డర్ ను ఎన్నికల నిర్వహణ సిబ్బంది చేర్చాలని అన్నారు. ఎలక్షన్ డ్యూటీ ఆర్డర్ కాపీ లను తీసుకోవడానికి టీచర్లను మండల విద్యాధికారి కార్యాలయానికి రమ్మనడం వల్ల ఉపాధ్యా యులు ఇబ్బందులు పడుతున్న విషయం తమ దృష్టికి వచ్చిందని అన్నారు. ఉద్యోగులు, అధికారులు సమన్వయము తో పనిచేస్తేనే ఎన్నికలు సజావుగా జరుగుతాయని అన్నారు.

## టిడిపి ఎన్నికల ప్రచారంలో రూరల్ జనసేన నాయకులు..

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రాప్తాడు నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పరిటాల సునీతమ్మ ఎన్నికల ప్రచారం మంగళవారం అనంతపురం రూరల్ మండలం అక్కంపల్లి పంచాయతీలో నిర్వహించారు. ఈ ప్రచారంలో అనంతపురం రూరల్ మండల జనసేన నాయకులు పాల్గొని మద్దతు తెలిపారు. నాయకులు మాట్లాడుతూ కూటమి అభ్యర్థి పరిటాల సునీతమ్మ గెలుపు కోసం అనంతపురం రూరల్ మండల వ్యాప్తంగా జనసేన నాయకులు అందరూ కలిసికట్టుగా పని చేస్తామని తెలిపారు.



# దళితుల ఓట్లు అడిగే హక్కు వైసీపీ ప్రభుత్వానికి లేదు

### – ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధికార ప్రతినిధి అక్కులప్ప



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనేక ఏళ్లుగా రాష్ట్రంలో దళితులు లబ్ది పొందుతున్న 27 సంక్షేమ పథకాలను రద్దు చేసిన వైసీపీ పభుత్వానికి దళితుల ఓట్లు అడిగే హక్కు లేదని ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధికార ప్రతినిధి అక్కులప్ప హెచ్చరించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గతంలో ప్రతి ఏడాది ఎస్సీ కార్పొరేషన్ ద్వారా దళితులు స్వయం ఉపాధి సబ్సిడి రుణాలు పొందేవారని, ఈ ప్రభుత్వంలో ఎస్సీ,ఎస్టీ కార్పొరేషన్లను నిర్వీర్యం చేసిందని, ఒక్కరికి కూడా సబ్సిడి రుణం ఇచ్చిన పాపాన పోలేదన్నారు. వేల కోట్ల రూపాయిల ఎస్సీ,ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులన్ని ఇతర పథకాలకు మళ్లించి దళితులకు ద్రోహం చేశారని ధ్వజమెత్తారు.బెస్ట్ అవైలబుల్ స్కీమ్‌ను రద్దు చేసి ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో పేద దళిత విద్యార్థులకు ఉచిత విద్యను దూరం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. మహానీయుడు పేరు మీద కొనసాగుతున్న డా.బిఆర్ అంబేద్కర్ విదేశీ విద్య దీవెన పథకాన్ని ఈ ప్రభుత్వం జగనన్న విదేశీ విద్య దీవెన పథకంగా మార్చారని, ఇది అంబేద్కర్‌ను అవమానించడమేనన్నారు. దళితుల చిరకాల ఆకాంక్ష అయిన ఎస్సీ వర్గీకరణను కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి అమలు చేయడంలో వైసీపీ ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని అక్కులప్ప విమర్శించారు. దళితులకు వైసీపీ ప్రభుత్వం చేసిన అన్యాయాన్ని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ప్రతి దళితవాడకు వెళ్లి వివరించి విస్తృతంగా ప్రచారం నిర్వహించి, ఎస్సీ వర్గీకరణ హామీని నెరవేర్చే పార్టీలకే ఓటు వేయాలని దళితులకు తెలియజేస్తామని అక్కులప్ప తెలిపారు.

## పెన్షన్లు పంపిణీపై అధికార వైసిపి కుట్రపూరితంగా వ్యవహరిస్తోంది

### – సిపిఐ కార్యదర్శి వేమయ్య యాదవ్



పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : వైసిపి ప్రభుత్వం పెన్షన్లు పంపిణీ పై కుట్రపూరితంగా వ్యవహరి స్తోందని శ్రీ సత్య సాయి జిల్లా సిపిఐ కార్యద ర్శి వేమయ్య యాదవ్ పేర్కొన్నారు. మంగళ వారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ పెన్షన్ల పంపిణీ ఆలస్యానికి జగన్ సర్కార్, అధికార యంత్రంగామే బాధ్యత వహించాల న్నారు. వాలంటీర్లను పెన్షన్ పంపిణీలో విని యోగించరాదని ఎన్నికల సంఘం ఆదేశించిం ది అని, అదే సాకుతో వైసిపి ప్రభుత్వం రాజకీయం చేస్తుందన్నారు. రాష్ట్రంలో సచివాలయ సిబ్బంది 1,25,000 మంది ఉండగా, 66 లక్షల మందికి పెన్షన్లు సకాలంలో ఎందుకు పంపిణీ పంపిణీ చేయ లేకపోతున్నారో అర్థం కాలేదన్నారు. వైసిపి ప్రభుత్వం పెన్షన్లు పంపిణీపై కుట్రపూరితంగా వ్యవహరిస్తోందన్నారు. వాలంటీర్లు వైసీపీ నేతలు చెప్పగానే రాజీనామాలు చేయడానికి ప్రభుత్వ ఉద్యో గులా,వైసీపీ కార్యకర్తలో సమాధానం చెప్పాలన్నారు. ఎన్నికల్లో ప్రజలు ఓటు ద్వారా జగన్మోహన్‌రెడ్డికి బుద్ధి చెప్పాలన్నారు.

## రాజకీయ పార్టీలు ప్రజా మేనిఫెస్టోను రూపొందించాలి..




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : రానున్న ఎన్నికల దృశ్య ప్రజా సమస్యలే ప్రధాన ఎన్నికల ఎజెండాగా చేసేందుకు యు ఎఫ్ డి కృషి చేస్తుందని యునైటెడ్ ఫోరమ్ ఫర్ డెమొక్రసీ అనంతపురం జిల్లా కన్వీనర్ ముహమ్మద్ రఫీ తెలిపారు. మంగళవారం యూఎస్ డి ఆఫీసులో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ స్థానిక మా యొక్క ప్రజా మేనిఫెస్టోను అన్ని రాజకీయ పార్టీల మేనిఫెస్టోలో చేర్చాలని అన్నారు. జాతీయ పార్టీలు ఆంధ్ర ప్రదేశ్ ను మోసం చేసి విభజించాయని ఈ పదేళ్లలో ఒక్క విభజన హామీ కూడా అమలు కాకపోవడం శోచనీయమని అన్నారు. రాజకీయ పార్టీలన్నీ ప్రజాస్వామికంగా ఉండకుండా కార్పొరేటీకరణ ప్రోత్సహించడం వలన ప్రజలు నష్టపోతున్నారని, మండిపడ్డారు. ఏప్రిల్ 15 వరకు కొత్తగా ఓటర్ నమోదుకు ఉందని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఎస్టీ, ఎస్టీ,బీసీ మైనార్టీ, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో ఎమ్మెల్యే తనయుడు కిషన్ రెడ్డి ఎన్నికల ప్రచారం

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలంలో మిట్టపల్లి పంచాయతీలో నేడు ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తనయుడు దుద్దుకుంట కిషన్ రెడ్డి ప్రచార కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు మండల కన్వీనర్ మద్దే రాజు నాయుడు తెలిపారు. పంచాయతీలోని మల్లాపల్లి, వణుకు వారిపల్లి, మిట్టపల్లి లో ఇంటింటా ప్రచార కార్యక్రమం నిర్వహిస్తారని మండల వ్యాప్తంగా ఉన్న వైఎస్ఆర్సిపి శ్రేణులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో ప్రచార కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

## కదిరి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కేఎస్ షానవాజ్



కదిరి, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షు రాలు వైయస్ షర్మిలరెడ్డి మంగళవారం వైయస్సార్ జిల్లా ఇడుపులపాయ నందు త్వరలో జరిగే రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటిం చడం జరిగింది. అందులో భాగంగా కదిరి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కెఎస్ షానవాజ్ ను ప్రకటించారు. కె.ఎస్ షానవాజ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధానం కార్య దర్శిగా కొనసాగు తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో ఆయన చేస్తున్న సేవలను గుర్తించి కదిరి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రక టించినట్లు తెలిసింది. తనపై నమ్మకం ఉంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంపిక చేసిన పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి, సిడబ్ల్యుసి సభ్యులు రఘువీరా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జాతీయ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ లకు కృతజ్ఞ తలు తెలియజేశారు. రానున్న రోజుల్లో నియోజకవర్గ వ్యాప్తం గా పర్యటించి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రజలకు వివరించడం జరుగుతుందన్నారు.

## ఉమామహేశ్వర్ నాయుడుని మర్యాదపూర్వకంగా కలిసిన బెలుగుప్ప మండల వైఎస్ఆర్సిపి నాయకులు

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : కళ్యాణ దుర్గం నియోజవర్గం టిడిపి ఇన్చార్జి ఉమామహేశ్వర నాయుడు ఇటీవల సీఎంజగన్ సమక్షంలో వైఎస్ఆర్ సీపీ పార్టీలోకి చేరడంతో మండల వైసీపీ నాయకులు ఎంపీపీ పెద్దన్న, మండల కన్వీనర్ మచ్చన్న, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, సర్పంచులు, ఎంపీటీసీలు, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఉమామహేశ్వర నాయుడు కు పూలమాలవేసి శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు అనంతరం నాయకులు మాట్లాడుతూ ఉమామహేశ్వర్ నాయుడు బెలుగుప్ప మండలం చెందినవాడని 2019లో టిడిపి పార్టీలో ఎమ్మెల్యేగా ఓడిపోవడం జరిగిందని కానీ అప్పటినుంచి నియోజవర్గ ఇన్చార్జిగా టిడిపి పార్టీకిఎనలేని సేవలు అందించాడని కానీ టిడిపి పార్టీ వేరే అభ్యర్థిని నియమించడంతో పార్టీకి ఎంత సేవలు చేసిన పార్టీ గుర్తించలేదని కలత చెంది వైఎస్సార్సీపీ పార్టీలోకి సీఎం సమక్షంలో చేరడం జరిగిందని నాయకుడు ఉమామహేశ్వర నాయుడు భవిష్యత్తులో కళ్యాణ దుర్గంకు మరల ఉరవకొండ నియోజకవర్గ లకు సేవల అవసరమని కావున ఎల్లప్పుడూ మేము ఉమామహేశ్వర నాయుడు వెంట ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## దుద్దేకుంట గ్రామంలో 12మంది వాలంటీర్లు రాజీనామా

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని దుద్దేకుంట గ్రామంలో 12 మంది వాలంటీర్లు రాజీనామా పత్రాలను పంచాయతీ కార్యదర్శి జగదీష్ కు అందించారు రాజీనామాలు చేసిన వారు ఏ మారుతి, సి శివకుమార్, పి జయరాములు, పి హనుమంతరాయుడు, పి అమ్రేష్, పి శివ, పి మహాలక్ష్మి, సోనియా, మారెప్ప, నాగరాజు, కె.మారుతి, డి. మౌనిక ఉన్నారు అనంతరం వాలంటీర్లు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారాధిగా ఉంటూ సేవలందిస్తున్నామని అలాంటి మాపై టిడిపి నాయకుడు చంద్రబాబు నాయుడు కక్ష సాధింపు కు దిగారు అన్నారు అందువలన వాలంటీర్ పోస్ట్ కు రాజీనామా చేసి సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో పాల్గొని ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి, ఎమ్మెల్యేగా విశ్వేశ్వర రెడ్డి, విజయం కోసం కృషి చేస్తామని తెలిపారు.

## సచివాలయ సిబ్బందిచే ఇంటింటికి పెన్షన్ పంపిణీ చేయండి..

### - ఎంపీడీవోకు వినతి పత్రం అందజేత



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల టిడిపి నాయకులు మంగళవారం ఇంటింటికి పెన్షన్ అందియాలని ఎంపీడీవో సుబ్బరాజుకి వినతిపత్రం అందజేశారు అనంతరం నాయకులు మాట్లాడుతూ ప్రతి నెల ఒకటో తేదీన ఇంటింటికి పెన్షన్ పంపిణీ చేశారని ఈ నెల కూడా ఇంటింటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేయాలని కోరుతున్నామని ఈ ప్రభుత్వం ఏప్రిల్ నెల ఒకటో తేదీన పెన్షన్ ఇవ్వకుండా అది టిడిపి పార్టీ పైన దుష్ప్రచారం చేస్తున్నారని ఈ నెల కూడా గ్రామ సచివాల సిబ్బందిచే ఇంటింటికి పెన్షన్లు ఇవ్వాలని టిడిపి పార్టీ తరఫున కోరుచున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి కన్వీనర్ ప్రసాద్, నాయకులు మల్లికార్జున, పెద్ద తిప్పయ్య, రామ్మోహన్, వెంకటరెడ్డి, నాగరాజు, కేశవరెడ్డి పాల్గొన్నారు.

## ఇంటింటికి వెళ్లి సామాజిక పింఛన్లు పంపిణీ చేయాలి

### - తెదేపా, జనసేన పార్టీ నాయకుల డిమాండ్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలకు ప్రతి నెల అందించే సామాజిక పింఛన్లను ఇంటింటికి వెళ్లి అందించేలా చర్యలు చేపట్టాలని తెదేపా మండల కన్వీనర్ విజయభాస్కర్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవినేని పురుషోత్తం, పార్టీ మండల కార్యదర్శి జంగడి గోవిందు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు చంద్రశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం తెదేపా కూటమి ఆధ్వర్యంలో నాయకులు సంబంధిత వినతి పత్రాన్ని ఎంపీడీవో అమృత్ రాజ్ కు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పింఛన్ల పంపిణీ పై వైకాపా ప్రభుత్వం దుష్ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. ఎన్నికల సంఘం తన ఉత్తర్వుల్లో పింఛన్ల పంపిణీకి వాలంటీర్లను వినియోగించవద్దని మాత్రమే ఆదేశించినట్లు గుర్తు చేశారు. ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేయడాన్ని నిలిపివేయమని ఎక్కడ చెప్పలేదని సూచించారు. ప్రభుత్వ విభాగాల్లో లక్షల మంది అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉన్నారని వారి ద్వారా ఇంటింటికి పింఛన్లు ఇచ్చేందుకు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సామాజిక పింఛనుదారులు సచివాలయాలకే వచ్చి పింఛన్లు తీసుకోవాలన్న ఆదేశాలను ప్రభుత్వ విరమించుకోవాలని కోరారు. గ్రామ సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటింటికి వెళ్లి పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని రెండు రోజుల్లో పూర్తి చేయాలని, లేదంటే తెదేపా , జనసేన కూటమి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు. తమ వినతిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, ప్రభుత్వ మార్గదర్శకాలను అమలు చేయడం తమ బాధ్యత అని ఎంపీడీవో అమృతరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా కూటమి నాయకులు సర్పంచ్ సీతారాములు, మాజీ సర్పంచ్ వెంకటేశులు, నాయకులు ఏళ్ల తిమ్మప్ప,చంద్రబోస్, మాజీ ఎంపీటీసీ సుంకన్న, మాజీ వైస్ ఎంపీపీ పెద్దకోట్ల రాజేష్, ఈడిగ జగదీష్, ఇంద్రావతి సుధాకర్, పెద్ద ముష్టూర్ రామకృష్ణ, మోపిడి రాజగోపాల్, తిప్పారెడ్డి, పల్లా నరసింహులు, ఎం. రామాంజనేయులు, మరుట్ల ఎర్రి స్వామి తదితరులు పాల్గొన్నారు.